# సూర్య

17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 8 డిసెంబర్ 2023 : పేజీలు 10


## ఇళ్లకు తాళం వేసి ఊళ్లకు వెళ్లే సమయంలో ఎల్‌హెచ్‌ఎంఎస్ సేవలు వినియోగించుకోండి : ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** ఇళ్లకు తాళంవేసి ఊళ్లకు వెళ్లే సమయంలో ఎల్‌హెచ్‌ఎంఎస్ సేవలు వినియోగించుకోవాలని ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ప్రజలకు విజ్ఞప్తిచేశారు. పోలీస్‌శాఖ ప్రజలకు ఉచితంగా అందిస్తున్న ఎల్ హెచ్ ఎంఎస్ సేవలు కావలసిన పులివెందుల ప్రజలు, పోలీస్ కమాండ్ కంట్రోల్ నంబర్ 9441734799ను గానీ లేదా స్థానిక పోలీస్ స్టేషన్ ను సంప్రదించి ఈ సేవలను పొందవచ్చు అని తెలిపారు. ఏదైనా అవసరాలకు ఇల్లు వదిలి బయటకు వెళ్ళేటప్పుడు దొంగతనాలు జరిగే ఆస్కారం ఉంటుంది. దొంగతనాల నివారణ కోసం ప్రజలు అప్రమత్తంగా ఉండి తగుజాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. పులివెందుల పట్టణంలో దొంగతనాలు జరుగకుండా ఉండేందుకు కమాండ్ కంట్రోల్ సెంటర్‌నందు ఎల్‌హెచ్‌ఎంఎస్ కెమెరాలు అందుబాటులో ఉన్నాయని, బ్లూ కోల్ట్, రక్షక్ బృందాల సాయంతో వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ పేర్కొన్నారు.

## రూ.150 కోట్లు ఇస్తే మా ఆస్తులు మీకే రాయిస్తా...

### -టిడిపి నేతలపై ఎమ్మెల్యే రాచమల్లు ఫైర్



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** 150 కోట్లు ఇస్తే తమ కుటుంబ ఆస్తులు టీడీపీ నేతలకు బదిలీ చేయిస్తానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. 150 కోట్లు చెల్లించి టిడిపి నాయకులు ఎవరైనా తన ఆస్తిని బదాలాయించుకోవచ్చని వైసీపీ కౌన్సిలర్, నాయకులు ఇటీవల టిడిపి వారికి సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో గురువారం ఆయన టిడిపి నాయకులు తనపై చేస్తున్న అక్రమార్జన ఆరోపణల నేపథ్యంలో ప్రొద్దుటూరు సబ్ రిజిస్టార్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం మాట్లాడుతూ150 కోట్లు ఇస్తే తమ ఆస్తులన్నీ టీడీపీ నేతలకు రాయిస్తామని స్పష్టం చేశారు. తాను, తన కుటుంబ సభ్యులు ఎక్కడ సంతకం పెట్టమన్నా పడతామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తాను అవినీతి చేసి 2500 కోట్ల ధనాన్ని ఆర్జించానని టిడిపి నాయకులు విమర్శలు చేస్తున్నారని ఇవ్వన్నీ నిరాధారమైనవన్నారు. ప్రొద్దుటూరు 40 సంవత్సరాలుగా వెనుకబడి ఉంటే తామే అభివృద్ధి చేశామని వివరించారు. అభివృద్ధి, సంక్షేమాన్ని విమర్శించలేక కోట్ల రూపాయల అక్రమార్జన అంటూ ఆరోపణలు చేస్తున్నానని విమర్శించడం వారి అవివేకమన్నారు. ప్రజల సమక్షం లోనే ప్రజలకు మాట ఇస్తున్నానని,తాను అవినీతి చేయలేదని, వ్యాపా రం చేసి డబ్బులు సంపాదించామని స్పష్టం చేశారు. అనంతరం ఆయ న ప్రొద్దుటూరు సబ్ రిజిస్టర్ కార్యాలయ సబ్‌రిజిస్టర్ 2 ఎస్. మహమ్మద్ రఫీ పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు గుప్పించారు. తాను ఉదయం 10 గంటల నుండి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్లు కొరకు వేచి ఉన్నప్పటికీ

మిగతా 2లో

## ఇద్దరు పోలీసులపై సస్పెన్షన్ వేటు

**కొండాపురం మేజర్ న్యూస్:** మండలంలోని ఇద్దరు పోలీసులు సస్పెన్షన్‌కు గురైనట్లు కొండాపురం సీఐ వేణుగోపాల్ తెలిపారు. తాళ్లపొద్దుటూరు పోలీస్ స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న వరప్రసాద్ మరియు కొండాపురం పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న సుధా వరప్రసాద్ ఇరువురుపై అవినీతి ఆరోపణలు రావడంతో కడప జిల్లా ఎస్పీ బుధవారం వీరికి సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు.

## కళ్లెదుటే కరవున్నా... పాలకులకు కనబడలేదా?

### -కరువు మండలాల ఎంపికపై ఎందుకు ఇంత అన్యాయం
### -కదం తొక్కిన రైతాంగం....
### -తెలుగు నాడు ప్రజా సేవా సమితి పిలుపుతో అన్నదాతల అగ్రహం



**కమలాపురం మేజర్ న్యూస్:** కళ్లెదుటే కరువు కనిపిస్తున్నప్పటికీ కరువు మండలాల జాబితాలో చోటు లభించకపోవడం పై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, ప్రభుత్వం ఒకపక్క అన్యాయం చేస్తే రైతుల తరఫున ప్రశ్నించే నాయకులే లేకపోవడం దురదృష్టకరమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఈ తరుణంలో నేనున్నానంటూ తెలుగు నాడు సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీకార్యదర్శి కాశీభట్ల సత్యసాయినాథ్ శర్మ ముందుకు రావడంపై రైతులు హర్షంవ్యక్తం చేస్తున్నారు, అన్నదాతలపై పాలకులకు ఎందుకింత నిర్లక్ష్యం అన్యాయం జరిగిన అడగలేరని ధైర్యమా అంటూ కమలాపురం నియోజకవర్గ నాయకుడు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి తెలుగు నాడు ప్రజాసేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు కాశీభట్ల సాయినాథ్ శర్మ మండిపడ్డారు. గురువారం వీరపనాయుని పల్లె మండల రైతులతో కలిసి ఆయన శాంతియుత నిరసన ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుకాలం కష్టించె అన్నదాతల గురించి ఎవరు ఆలోచించడం లేదన్నారు. రాత్రి అనకా పగలనకా కష్టం తప్ప మరో ఆలోచనలేని, ప్రపంచానికే అన్నంపెట్టే రైతన్నల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. కష్టకాలంలో

మిగతా 2లో




## అంధత్వ నివారణ కోసం ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

**-జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధికారిణి డాక్టర్ సునీత**

**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణం లోని స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం ని గురువారం వైయస్ఆర్ కడప జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధికారిణి డాక్టర్ సునీత నేత్ర సేకరణ కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవీంద్ర రెడ్డితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సునీత నేత్ర సేకరణ కేంద్రం నుండి సేకరిస్తున్న కార్నియా లకు సంబందించిన రికార్డులు పరిశీలించారు, అవగాహనా కార్యక్రమాల వివరాలు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రంను అడిగి తెలుసుకుని ఇప్పటివరకు బాగా చేశారు. ప్రజల్లో మరింతగా విస్తృత అవగాహనా కార్యక్రమాలు చేపట్టి అంధత్వ నివారణ కొరకు కృషి చేయాలని, ప్రజల్లో నేత్రదానం పై అపోహలు తొలగింపచేసి మనిషి మరణానంతరం మట్టి లో కలిసిపోయే నేత్రాలు దానం చేసేందుకు ప్రతి కుటుంబం స్వచ్ఛందంగా ముందుకు వచ్చేలా ప్రజల్లో చైతన్యం తీసుకుని రావలసిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. అనంతరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జగనన్న కంటి వెలుగు కార్యక్రమం లో విద్యార్థిని లకు కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అంధత్వ నివారణ సిబ్బంది సుధాకర్ రెడ్డి, నేత్ర సేకరణ టెక్నీషియన్ హరీష్, సేవాసమితి పట్టణ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, సభ్యులు రాజా తదితరులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ గోడపత్రాలు ఆవిష్కరణ



**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలో ఇందిరా కాలనీలో చలో ఢిల్లీ గోడప త్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో నాయకులు డప్పు చర్మ కళాకారుల రాష్ట్ర కన్వీనర్ నాగభూ షణం మాదిగ మాట్లాడుతూ దండు వీరయ్య నాయకత్వం లో ఈనెల 13 14 తేదీలలో మాదిగల కురుక్షేత్ర మహాసంగ్రామం ధర్నాకు పిలుపుమేరకు గోడపత్రాలను విడుదల చేశామన్నారు. మాదిగలు అంతా ఈ ధర్నాలోకు సిద్ధంకావాలని ఆయన కోరారు. మాదిగలంతా ఐకమత్యంగా ధర్నాలో పాల్గొని యస్సి వర్గీకరణ కు దోహదపడాలన్నారు. ఈ ధర్నాలో ఎమ్మార్పీఎస్ నాయకులు మహిళలు ఉద్యోగస్తులు పెద్ద ఎత్తునపాల్గొనాలన్నారు. ఈకార్యక్రమంలో కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ మాదిగ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ శివరాం మాదిగ,జిల్లా నాయకులు సహదేవుడు మాదిగ, గ్రామ నాయకులు లూర్దయ్య, నరసింహులు,ఊసొల్ల నాగేంద్ర, నాగార్జున, గంగాధర, తదితరులు పాల్గొన్నారు.

## శనగ పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారి



**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని కామసముద్రం,ఇప్పట్ల గ్రామాలలో రబీలో సాగు చేసిన శనగ పంటను మండల వ్యవసాయ అధికారి రమేష్ క్షేత్రస్థాయిలో ఆయా గ్రామాల రైతులతో కలిసి పరిశీలించడం జరిగింది. వ్యవసాయధికారి రమేష్ మాట్లాడుతూ రబీలో సాగు చేసిన సెనగ పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాగే శనగ పంటలో పురుగు ఉధృతి మరియు వేరుకుళ్ళు తెగులు ఉన్నట్లు గుర్తించడం జరిగింది. దీని నివారణకు ఇమామేక్టిన్ బెంజోయేట్ 0.4 నువ్వాల్యూరాన్ 0.2 మరియు 19:19:19 ఏ 5 లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. అలాగే వేరు కుళ్ళు తెగులు నివారణకు హెక్సాకొనాజోల్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని ఆయన తెలిపారు. అలాగే కామసముద్రం గ్రామంలో జరుగుతున్న పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రం సిబ్బంది హరిత మరియు హరిసిల్ప మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## తుఫానుతో నష్టపోయిన రైతులకు రూ.15 వేలు పరిహారం చెల్లించాలి

**- జనసేన పార్టీ నాయకులు గంగారపు రామదాస్ చౌదరి**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** తుఫాను ధాటికి నష్టపోయిన రైతాంగానికి రూ.15 వేలు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని,వైసిపి ప్రభుత్వం రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందని,తుఫాను సమాచారం సైతం రైతుల పట్ల ఉదారంగా ఆదుకోవడంలో విఫలమైందని జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి విమర్శించారు. తుఫాను ధాటికి మదనపల్లె మండలంలో దెబ్బతిన్న పంటలను పరిశీలించి నష్టపోయిన రైతులను కలసి వివరాలు సేకరించారు. గురువారం మదనపల్లె తహసీల్దారు కార్యాలయం వద్ద రైతుల పట్ల వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దారు మహబూబ్ చాంద్ తో జనసేన పార్టీ తరుపున రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి,జనసేన పార్టీ నాయకులు సమావేశమై రైతుల దుస్థితి వివరించి,వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గంగారపు రామదాస్ చౌదరి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఉదారంగా అదుకోవాలని కోరారు. మదనపల్లె నియోజకవర్గంలోని నిమ్మనపల్లె,రామసముద్రం,మదనపల్లె మండలలోని రైతంగం తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. జనసేన పార్టీ నాయకులతో కలిసి దెబ్బతిన్న పంటలు పరిశీలించిన సమయంలో నిమ్మనపల్లె,పొన్నూటిపాలెం,అంకిశెట్టిపల్లె రైతుల దీనావస్థ కళ్లారా చూడటం జరిగిందన్నారు. నష్టపోయిన వరి,టమోటా,ఉద్యానవన,వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.15 వేలు అందించ డానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరామ్ రాయల్,రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర,పట్టణ అధ్యక్షులు నాయని జగదీష్,రూరల్ మండల అధ్యక్షులు గ్రానైట్ బాబు,రెడ్డెమ్మ,జంగాల గౌతమ్,జయ,నవాజ్,నాగ, లవన్న, జనార్ధన్,రాజారెడ్డి, పవన్,నాగవేణి, మజ్జల నవీన్,ఆదినారాయణ పాల్గొన్నారు.

## పాలకులకు కనబడలేదా?

**(మొదటి పేజీ తరువాయి)** కనీస సహాయం చేయాల్సిన ప్రభుత్వం రైతు బాధలు తెలుసుకోకుండా వ్యవహరిస్తుంది. ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతన్న తరచూ నష్టపోతున్నాడు. వారినీ ఆదుకోవాల్సిన ప్రభుత్వం తీవ్రమైన అన్యాయానికి గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పక్కనే ఉన్న అనంతపురం, అన్నమయ్య జిల్లాల్లో కరువు ప్రాంతాలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని కమలాపురం ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా ఎందుకు గుర్తించలేకపోయింది అని ప్రశ్నించారు

**ప్రాజెక్టు ఎవరి కోసం...**

దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సర్వారాయ సాగరు నిర్మిస్తే ఇక్కడ ప్రాంతాలు సస్యశ్యామలం అవుతాయని అందరు ఆశించారన్నారు. కానీ ప్రాజెక్టులో నీరు ఉన్నప్పటికీ కాలువ లేకపోవడంతో సాగునీటి సమస్య అలాగే ఉండిపోయింది అన్నారు. కానీ ఆ ప్రాజెక్టులోని నీటి సహకారంతో కొంతమంది అధికార పార్టీ నాయకులు చేపల చెరువుల తయారు చేసుకొని నీటిని వాడుకుంటు న్నారన్నారు. ఇదిలాగే కొనసాగితే ప్రతిఘటన తప్పదని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే వీరపనేనిపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. వీరప నాయుని పల్లి లో మొదలైన రైతు యాత్ర నాలుగు కిలోమీటర్ల వరకుసాగింది. అనంతరం తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. వెంటనే కరువు మండలంగా ప్రకటించాలంటూ తాసిల్దార్ రాజకుమారి కి వినతిపత్రం అందించారు.

**రైతుల గురించి ఆలోచన చేయని నాయకులు మనకెందుకు...**

**అమ్మన్ని, మహిళా రైతు ఆశా కార్యకర్త**

రైతుల కోసం చేస్తున్న ఈ పోరాటంలో పాల్గొనేందుకు వస్తున్న తనను కొంతమంది అధికార పార్టీ నాయకులు అడ్డగించే ప్రయత్నం చేశారు. ఒకవేళ ఉద్యోగం పోయిన ఉన్న రెండు ఎకరాల పొలంలో పంట సాగు చేసుకుని జీవిస్తాను. ప్రభుత్వాలు రైతులకన్యాయం చేస్తున్న అడిగే నాయకుడు లేకపోవడం సిగ్గుచేటుగా ఉంది. ఏ పదవిలో లేనప్పటికీ రైతన్న కోసం పాటుపడుతున్న సాయన్నతో కలిసి నడిచేందుకే ఈ ర్యాలీకి వచ్చాను.

**ఒక కడప మినహా అన్ని జిల్లాల్లో కరువే- జగదీశ్వర్ రెడ్డి, రైతు**

రాయలసీమలోని అన్ని జిల్లాల్లో కరువు ఉన్నట్లు ప్రభుత్వం కరువు మండలాలను గుర్తించింది. కానీ ఒక కడప జిల్లాలో మాత్రం ఒక్క మండలంలో కూడా కరువు ఉన్నట్లు గుర్తించలేకపోవడం దారుణం. జిల్లాల కరువు ఉందంటే దానిని ముఖ్యమంత్రి పార్లమెంటు సభ్యుడు నామోషిగా భావిస్తున్నట్లు ఉంది. 2000 సంవత్సరంలో నాలుగు ద పాలుగా డాక్టర్ ఎంవీ మైసూరారెడ్డి పంటల బీమా కోసం పోరాటం చేశారు. ఇప్పటి నాయకులు రాజకీయ సూప్రయోజనాల కోసమే పాటుపడుతున్నారు. భారతి సిమెంట్ ఫ్యాక్టరీకి పైపుల ద్వారా నీరు తీసుకెళుతుంటే చూస్తూ ఉండడమే తప్ప ఏమి చేయలేని పరిస్థితి



ఉంది. రైతు పోరాటాలను ప్రభుత్వానికి చేరేవరకు ఉద్యమించాల్సిన అవసరం ఉంది.

**కమలాపురం నియోజకవర్గం కరువు ప్రాంతంగా ప్రకటించాలి.**

**- హరి రైతు అనిమెల**

పదవులు వచ్చిన తర్వాత ప్రజా సమస్యలు పట్టించుకోని నాయకులు ఉన్న ఈ రోజుల్లో ఏ పదవి లేకపోయినా నేనున్నానంటూ రైతులను కూడగట్టి రైతు ప్రయోజనం కోసం పోరాటం చేస్తున్న సాయినాథ శర్మ లాంటి వ్యక్తికి ప్రతి ఒక్కరు అండగా ఉండాల్సిన అవసరం ఉంది. కమలాపురం నియోజకవర్గం వర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించే వరకు ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**సర్వారాయ సాగరు చేపల చెరువుల కోసమా? అర్జున్ రెడ్డి,రైతు**

సర్వారాయ సాగర్ నిర్మించింది చాపల చెరువుల కోసమేనా అనే అనుమానం కలుగుతుంది ప్రాజెక్టుపూర్తయి నీళ్లు ఉన్నప్పటికీ కాలువ లేకపోవడంతో సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయి. ఈ కార్యక్రమంలో వీరపనాయన పల్లె యువ నాయకుడు శ్రావణ్ కుమార్ రెడ్డి , రైతు సంఘం అధ్యక్షుడు కల్లూరు జనార్దన్ రెడ్డి సాయినాథ్ శర్మ అభిమాన నాయకులు అడవి చెర్లో పల్లె సర్పంచ్ చిన్న నారాయణరెడ్డి, రామకృష్ణ యాదవ్, కొమ్మద్ధి ప్రతాపరెడ్డి, కొక్కు గోపాల్ యాదవ్ లక్ష్మీరెడ్డి, దివాకర్ రెడ్డి భార్గవ రెడ్డి అనిమేల హరి ,రామయ్య, నల్ల మేకల రవి, కొక్కు రవి, కుక్కు మళ్ళి,శివ ,మురళి దస్తగిరి ఎద్దుల రమణయ్య మొయిళ్ళ చెరువు నాయకులు రామకృష్ణారెడ్డి సిద్దేశ్వర రెడ్డి శ్రీరామ్ రెడ్డి తిరుమల రెడ్డి ,శంకర్ రెడ్డి శ్రీనివాసులు రెడ్డి ,వెంకట్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉరుటూరు గ్రామ నాయకులు వెంకటేశు ,శివారెడ్డి ప్రసాదు అడవిచేర్లోపల్లె ప్రభాకర్ బుసిరెడ్డి పల్లె రామచంద్రారెడ్డి రాముడు ,ప్రసాదు ,శివానందరెడ్డి మిట్టపల్లె రామసుబ్బారెడ్డి ,సంగాల పల్లె జగదీశ్వర్ రెడ్డి మహిళా నాయకులు సరోజమ్మ పోచం రెడ్డి అమ్మన్ని ,అయ్యవారిపల్లి గంగిరెడ్డి కీర్తి పల్లె గంగిరెడ్డి ,మర్రి పల్లె సుధాకర్ రెడ్డి తదితర గ్రామాల నాయకులు భారీ సంఖ్యలో రైతులను తీసుకొచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పేద భూములపై సకల హక్కులు కల్పిస్తున్న సీఎం జగన్

**- ఎంఎల్ఏ గడికోట శ్రీకాంత్ రెడ్డి**



**చిన్నమండెం, మేజర్‌న్యూస్:** పేద,బడుగు,బలహీన వర్గాల భూములపై సీఎం జగన్ సకల హక్కులు కల్పిస్తున్నారని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన చిన్నమండెం లో జరిగిన అసైన్మెంట్ భూములు, ఇనాం భూముల పట్టాల పంపిణీలో జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డి తో కలసి ముఖ్య అతిధిగా ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ చిన్నమండెం మండలంలో తొలివిడతగా అసైన్మెంట్ కమిటీకి సంబంధించి 145 పట్టాదారులకుగాను 167. 51 ఎకరాల విస్తీర్ణపు భూములుకు పట్టాలు అందచేసి,వాటికి సమగ్రమైన రికార్డులతో అందిస్తున్నారన్నారు. ఇనాం భూములకు సంబంధించి 275 మంది పట్టాదారులకు 311.37 ఎకరాల విస్తీర్ణాన్ని రైతులకు పట్టాలుగా ఇవ్వడం జరుగుతోందన్నారు. త్వరలో అసైన్మెంట్ రెగ్యులరైజ్ చట్టం ద్వారా 1127మంది రైతులకు 2600 ఎకరాల విస్తీర్ణాన్ని పట్టాలుగా అందచేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం పేదలకు భూ పంపిణీపై చొరవ చూపలేదన్నారు. 2004-2009 కాలంలో వైఎస్ఆర్ హయాంలో పేదలకు భూపట్టాల పంపిణీ జరిగిందని, తరువాత ఒక ఏడాది భూ పట్టాల పంపిణీ జరిగిందని, తరువాత పంపిణీ జరగలేదన్నారు. ఇప్పుడు జగన్ పాలనలో చారిత్రాత్మకంగా భూపట్టాల పంపిణీ జరుగుతోందన్నారు అన్ని హక్కులుతో ఇస్తున్న భూములను ఎటువంటి పరిస్థితుల్లోనూ అమ్ముకోరాదన్నారు. పట్టాలు పొందువారు అధికారులు కు గానీ, సిబ్బందికిగానీ, దళారులుకుగానీ ఏఒక్కరికీ లంచాలు కానీ మామూళు ఇవ్వనవసరం లేదన్నారు.

**పేదల పక్షపాత ప్రభుత్వం**

నిరుపేదలకు సంక్షేమం, అభివృద్ధి, ఆశ్రయం లను కల్పించడమే జగన్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇది పేదల పక్షపాత ప్రభుత్వమన్నారు. సచివాలయ, వాలంటరీ వ్యవస్థలతో గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యానికి సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో ఉచిత విద్యుత్, ఫీజు రీయంబర్స్ మెంట్,ఆరోగ్యశ్రీ,108,104 పథకాలును ప్రవేశపెట్టారన్నారు. సీఎం జగన్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 సాతామికి పైగా నెరవేర్చి ఆదర్శ ముఖ్యమంత్రి అనిపించు కున్నారన్నారు. సీఎం జగన్ ను మళ్లీ ఆశీర్వదించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీరాములు నాయక్, వైఎస్ఆర్ సీపీ నాయకులు బాబు రెడ్డి,వైస్ ఎంపిపి ఏజాస్ అలీ ఖాన్,నిరంజన్ రెడ్డి,బీసీ కార్పోరేషన్ డైరెక్టర్ రమణ,కోఅఫ్షన్ నెంబర్ గౌష్ సాబు,ఎంపీటీసీలు రమేష్,శ్యామ్, వెంకటప్ప నాయుడు, గంగులయ్య,రమణ,సర్పంచులు నజీర్ ఆహమద్, ముసల్ రెడ్డి,జగన్నాద్ రెడ్డి,లక్ష్మీ రెడ్డి,ఆఫ్రోజ్,జిల్లా విజిలేన్స్ కమీటీ సభ్యుడు చుక్కా అంజనప్ప, వైసీపీ నాయకులు ఖదీర్, సుగతుళ్ళ,యహియా ఖాన్ తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా అంబులం పూజ



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** లక్కిరెడ్డిపల్లి ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, రామాపురం ఏపీఓ మద్దిరేవుల సురేంద్రనాథ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నిర్వహించిన అయ్యప్ప స్వామి అంబులం పూజ స్వామియే శరణమయ్యప్ప అంటూ లక్కిరెడ్డిపల్లి పట్టణం మారుమోగిపోయింది. అయ్యప్ప గురు స్వాములు వెంకటేష్,గంగయ్య, సుబ్బయ్య,రాయచోటి బసిరెడ్డి,బుజ్జి లు అంబులం పూజ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా అయ్యప్ప స్వామి విగ్రహానికి మొదట అభిషేకాలు నిర్వహించి అనంతరం ప్రత్యేక పూలతో అలంకరించారు. అంబులం పూజ కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన 18 మెట్ల మండపం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.అయ్యప్ప మాలధారణ స్వాములు, గురుస్వాముల భక్తి పాటలతో ఈ ప్రాంతం పులకరించింది.వినాయక స్వామి, సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్పస్వామి చిత్ర పటాలకు ప్రత్యేకంగా అలంకరించారు.ఈ అంబులం పూజకు లక్కిరెడ్డిపల్లి, రాయచోటి,రామాపురం, వీరబల్లి, సుండుపల్లి, గాలివీడు, మండలాల నుండి అయ్యప్ప మాలధారణ ధరించిన స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.పూజా కార్యక్రమం అనంతరం మద్దిరేవుల కుటుంబ సభ్యులు అన్న ప్రసన్నం( బిక్ష ) ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో గురుస్వామి వెంకటేశు,గురుస్వామి గంగయ్య,గురుస్వామి బుజ్జి ,అయ్యప్ప స్వాములు ,అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## కలెక్టర్ పర్యటన వాయిదా

**లింగాల మేజర్ న్యూస్:**లింగాల మండలం లో శుక్రవారం జరగబోయే జగనన్నకు చెబుదాం కార్యక్రమం కలెక్టర్ పర్యటన వాయిదా పడిందని ఎంపీడీవో సురేంద్ర నాథ్ తెలిపారు. తదుపరి తేదీ మరల తెలియజేస్తామని ఎంపీడీవో సురేంద్రనాథ్ అన్నారు.

## తెలుగుదేశం నేతల విమర్శలు అర్ధరహితం : ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** అనివీతితో రూ.2500 కోట్లు సంపాదించా నని టీడీపీ నాయకులు తనపై విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి తెలిపారు . ఎమ్మెల్యే సమక్షంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున గురువారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం చేరుకున్నారు. ఈ సంధర్భంగా శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం నాయకులు చేస్తున్న తప్పుడు ఆరోపణలకు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత నాపై ఉందన్నారు. గత కొద్దిరోజులుగా టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి తాను అవినీతికి పాల్పడుతూ రూ.2500కోట్లు సంపాదించానని పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో 2సంవత్సరాలు కరోనాతో రాష్ట్రం అతలాకుతలం అయ్యిందన్నారు. రెండున్నర సంవత్సరాల కాలంలో ప్రొద్దుటూరు ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాలల్లో అంది అందింజడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ భీముడుపల్లి లక్ష్మీదేవి నాగరాజు, కౌన్సిలర్లు రాచమల్లు రమాదేవి, గరిశపాటి లక్ష్మిదేవి, రాగులశాంతి, ఇర్ఫాన్, గౌస్, కమల్ బాషా, పగడాల దస్తగిరి, ఎమ్మార్పీ ఎస్ సుధాకర్ తో వైసీపీ నాయకులు, మహిళలు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

## భట్టికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వేకోడూరు, మేజర్న్యూస్:** తెలంగాణ రాష్ట్ర తొలి దళిత ఉపముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నా మిత్రుడు, శ్రేయోభిలాషికి, సోదర సమానులైన, మధిర శాసనసభ్యులు భట్టి విక్రమార్కసోదరునికి, రైల్వే కోడూరు నియోజకవర్గం తరపున ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ఇవే నా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీలో పెద్దల అండదండలతో ఇంకా ముందుకు సాగాలని ఆశిస్తున్న మీ సోదరుడు, ఏపీ అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు శాసన సభ్యులు ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు అబిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# దళితులను మోసగించింది ముమ్మాటికి వైసిపి ప్రభుత్వమే

### - రాయచోటి టిడిపి ఇంచార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:**అణగారిన వర్గాల సంక్షేమానికి జీవితాన్నే త్యాగం చేసినటువంటి వ్యక్తి అంబేద్కర్ గారు అని ,దళితులను మోసగించింది ముమ్మాటికి వైసిపి ప్రభుత్వమే అని మాజీ శాసనసభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. వివరాల్లోకి వెళితే ,నేడు భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ 67వ వర్ధంతి ఈ సందర్భంగా ఆయన వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి నివాళులర్పించారు ఈ సందర్భంగా రమేష్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ పూజ్యమైన బాబా సాహెబ్ అంబేద్కర్ తన జీవితాన్ని అనగారిన వర్గాల సంక్షేమానికి అంకితం చేశారన్నారు రాజ్యాంగ నిర్మాతనే కాకుండా సామాజిక సామరస్యానికి కృషి చేసిన వ్యక్తిని కొనియాడారు. దళిత కుటుంబం నుంచి వచ్చి అణగారిన వర్గాల ప్రయోజనాలకు మద్దతు ఇవ్వడంతో భారత రాజకీయాల్లో అత్యంత ముఖ్యమైన వ్యక్తులలో ఒకరిగా అంబేద్కర్ నిలిచారు. అంటూ రమేష్ కుమార్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఇక బాబా సాహెబ్ అంబేద్కర్ 1956 డిసెంబర్ 6న మరణించారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బలహీన వర్గాల కోసం రాజ్యాంగంలో విద్యతోపాటు వారికి సరైన హక్కులను కల్పించడంలో సక్సెస్ అయ్యారని దీంతో బాబాసాహెబ్ అంబేద్కర్ గొప్ప ఆర్థిక వేత్త న్యాయాన్నిపుణుడు రాజకీయవేర్థ అలాగే సంస్కర్త కూడా అని అన్నారు. ఆయన జీవితాంతము దళిత జాతి సంక్షేమం స్వేచ్ఛ కోసం కృషి చేశారన్నారు సమాజంలో వివక్షకు వ్యతిరేకంగా ప్రచారాన్ని ప్రారంభించారన్నారు దళిత నేపథ్యం నుంచి వచ్చిన అంబేద్కర్ అణగారిన వర్గాల హక్కుల కోసం పాటుపడుతూ భారత రాజకీయాల్లో ప్రముఖ స్థానాన్ని పొందాలన్నారు అలాంటి మహనీయుడు రచించిన రాజ్యాంగం నేడు ఆంధ్రప్రదేశ్లో ఎక్కడా కనబడడం లేదని ఇక్కడ కేవలము సైకో ప్రభుత్వం సైకో రాజ్యాంగాన్ని అమలు చేస్తుందని అన్నారు దళితులపై జరుగుతున్న దాడుల్లో దక్షిణాదిలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచిందన్నారు సైకో పాలనలో దళితుల హత్యలు, అత్యాచారాలు ఆత్మహత్యలు తప్ప ఇంక ఏమీ కనబడడం లేదని అన్నారు ఇది సీఎం జగన్ రెడ్డి దళిత సమాజం కోసం సాధించిన ఘనత అన్నారు దళితులు పొరపాటున వాళ్ళ హక్కుల కోసం ప్రశ్నిస్తే శిరోమండలం శవం డోర్ డెలివరీ దతులపై వైసీపీ నాయకులు మూత్రం పోయడం ఇంకా పాలగాల జగన్ రెడ్డి పాలనలో దళితులు అవమానభారంతో కుమిలిపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన రాయచోటి పట్టణ అధ్యక్షులు ఖాదరవల్లి చలపతి రఫీ విష్ణువర్ధన్ రెడ్డి 100 ఎకరాల రంగారెడ్డి బండి పాపిరెడ్డి శివారెడ్డి జుబేద్ చోటు రెడ్డి భాష రాము తదితరులు పాల్గొన్నారు.

# దేశ రక్షణలో సైనికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివి

### -సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి కలెక్టర్ విరాళం

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** దేశ రక్షణలో ప్రాణాలకు ఎదురొడ్డి సైనికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అన్నారు. సాయుధ దళాలపతాక దినోత్సవం పురస్కరించకుని గురువారం రాయచోటి కలెక్టరేట్ ఆవరణలో జిల్లా సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సాయుధ దళాల నిధికి విరాళాల సేకరణ కార్యక్రమాన్ని కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి తమ వంతు బాధ్యతగా జిల్లా కలెక్టర్ విరాళం అందజేశారు. అలాగే జిల్లాలోని సైనికులు, మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులకు జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ రక్షణలో భాగంగా సరిహద్దులలో ఎంతోమంది సైనికులు ప్రాణత్యాగం చేశారని వారికి ప్రజలంతా రుణపడి ఉండాలన్నారు. భారత సైనిక దళాలు, మొక్కవోని దీక్షతో చూపిన దేశభక్తి, సాహసం, త్యాగాలపై దేశం గర్విస్తోందన్నారు. పాకిస్థాన్, చైనా యుద్ధ సమయాల్లో, కార్గిల్ యుద్ధం మరియు ప్రకృతి వైపరీత్యాల సమయంలో సైనికుల ధైర్య సాహసాలు, తెగువకు జాతి యావత్తు గర్విస్తోందన్నారు. ఎంతో మంది సైనికులు దేశ రక్షణలో ప్రాణాలు అర్పించారన్నారు. వీర జవాన్లకు వందనం సమర్పించేందుకు, వారి కుటుంబాలకు చేయూతనిచ్చేందుకు సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పతాక నిధికి విరాళాలు అందిస్తే ఆదాయ పన్ను రాయితీ లభిస్తుందన్నారు.



సాయుధ దళాల పతాక నిధికి ప్రజలు తమ వంతు బాధ్యతగా విరివిగా విరాళాలు ఇవ్వాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి ఐజే రఘురామయ్య, కార్యాలయ సిబ్బంది నవనీశ్వర్ రెడ్డి, సురేష్ కుమార్, ఎన్ సిసి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుడా మేలుకో...

**వీరబల్లి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కస్తూరిభా గురుకుల పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వినియోగదారుల సంఘము నాయకులు మేకల దర్బార్, విఆర్డీఎస్ సురేంద్రరెడ్డి మాట్లాడుతూ వినియోగదారుడు కొన్నవస్తువు నాణ్యత నిర్దేశించబడిన శ్రేణి కంటే తక్కువగా ఉంటే దానివల్ల కలిగే ఆర్థిక ఇతర నష్టాలను ఆ వస్తువును తయారుచేసిన సంస్థ భరించాల్సి ఉంటుంది అన్నారు. విద్యార్థులకు ప్లాస్టిక్ నివారణ,పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల రమేష్, చలమా రెడ్డి,హెడ్ మాస్టర్ గంగాదేవి,కుమార్, రాజశేఖర్ ,కస్తూరిభా సిబ్బంది కుసుమ, సుండుపల్లి మండల సెక్రెటరీ కరీముల్లా మరియు రాజంపేట ఇంచార్జ్ మరియు వీరబల్లి మండలం ఇంచార్జ్ మరియు హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ఫాజిల్ మరియు లేబర్ అధ్యక్షులు రాజా ఈ సదస్సులో పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
శుక్రవారం
8 డిసెంబర్ 2023



# వ్యక్తి మనుగడకు పక్కృతిక వ్యవసాయమే సరైనటువంటి ఆయుధం

**కాశినాయనా, మేజర్ న్యూస్:** కాశినాయన మండలం గంగన పల్లె గ్రామంలో రైతు భరోసా కేంద్రం వద్ద ప్రాకృతిక వ్యవసా యం పైన సమావేశాన్ని ఏర్పరిచారు ఈ సమావేశంలో ఆకృతిక వ్యవసాయం ముఖ్య లక్ష్యాలను,ఆశయాలను మరి యు ఈ ఆధునిక సమాజంలో వ్యవసాయ విధానంలో ఆధునిక పద్ధతులు అయినటువంటి రసాయనిక మందులను తగ్గించి సేంద్రీయ ఎరువుల ఇంద్ర ఎరువుల వినియోగం ద్వారా పంటలు మంచి ఉత్పత్తిని దిగుబడి వచ్చే విధంగా మరియు ఈ సేంద్రియ ఎరువుల ద్వారా వచ్చేటువంటి పంట మానవునికి మానవుని యొక్క జీవన విధానానికి మనుగడుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మానవుని జీవన ప్రమాణ స్థాయిని ఈ విధానం ద్వారా పెంపొందించవచ్చునని పని చేస్తున్నటువంటి లక్ష్మి మరియు అమల ఈ వ్యవస్థలో పనిచేస్తున్నటువంటి వంటి విషయాలపైన జయరామిరెడ్డి రమణ ట్రైనీకు వచ్చినటువంటి ఐసిఆర్పిలకు పూర్తిస్థాయిలో క్లుప్తంగా సంపూర్ణంగా విషయాన్ని తెలియజేశారు అంతేకాకుండా పక్కృతిక వ్యవసాయం అనేది మానవునికి ఆధునిక సమాజంలో ప్రస్తుత కాలంలో ఒక దివ్య ఔషధంగా కూడా పనిచేస్తుందని తెలియజేశారు మన బాధ్యతలో మనం సమర్థవంతంగా నిర్వర్తించి రసాయనిక ఎరువులు తగ్గించి సేంద్రియ వ్యవసాయ పద్ధతులతో పంటలు పండించినట్లయితే ప్రజల ఆరోగ్యానికి ఎంతో మేలు చేసిన వాళ్ళం అవుతామని మన వ్యవస్థ లక్ష్యము అని కొత్తగా ఎన్నికైనటువంటి వాళ్లకు ఒక బాధ్యతలను గురించి విధానాలను గురించి తెలియజేశారు. ఇలాంటి ఉత్తమమైనటువంటి వ్యవసాయ పద్ధతులను గ్రామీణ స్థాయిలో ఉన్నటువంటి ప్రజలు వ్యవసాయదారులు సహకరించాలని ప్రోత్సహించాలని హృదయపూర్వకంగా తెలియజేశారు

# ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లు పంపిణీ

**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో గురువారం స్థానిక మెయిన్ బజార్ లోని శ్రీ వాసవీ మత్కన్యకా పరమేశ్వరీ ఆలయంలో (అమ్మవారి శాలలో) పేద ఆర్యవైశ్య విద్యార్థులకు స్కాలర్షిప్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సభ సెక్రటరీ మురికి నాగేశ్వరరావు మాట్లాడుతూ శ్రీ వాసవీ విద్యా సంక్షేమ నిధి ద్వారా గత 15 సంవత్సరాలుగా పేద ఆర్యవైశ్య విద్యార్థులకు ప్రతి సంవత్సరం దాతల సహకారంతో స్కాలర్షిప్ లు అందజేస్తున్నామని వివరించారు. అదే వాసవీ ఆర్యవైశ్య పేదల సంక్షేమ నిధి ద్వారా పేద ఆర్యవైశ్యులకు ఆరోగ్యం కోసం సహాయం చేస్తామని తెలిపారు. వాసవీ హెూమియో వైద్య శాల ద్వారా కులమతాలకతీతంగా చాలామందికి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సేవలు మరిన్ని ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గురువారం దాదాపు 150 మంది విద్యార్థులకు 10, ఇంటర్ చదివే వారికి 1000 రూపాయలు, డిగ్రీ ఆపైన చదివే వారికి 1500 స్కాలర్షిప్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ కోశాధికారి మిట్టా శంకర్ బాబు, సహాయ కార్యదర్శి మురికి సుబ్రహ్మణ్యం, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# వైఎస్ కుటుంబంలో ఆణిముత్యం జార్జిరెడ్డి : వైఎస్ భారతమ్మ

**పులివెందుల మేజర్ న్యూస్:** సౌమ్యుడిగా, మృదుస్వభావిగా, అజాత శత్రువుగా, సేవాతత్పరుడుగా, ఇచ్చిన మాటకు కట్టుబడే వ్యక్తిగా, మహెూ న్నత వ్యక్తిత్వం కలిగన మంచిమ నిషిగా, పేరుతెచ్చుకున్న దివంగత వైయస్ జార్జిరెడ్డి, వైయస్ కుటుంబంలోనే ఆణిముత్యం లాంటివాడని, చిరస్మరణీయుడని, ఆయనను ప్రతియేటా స్మరించుకోవడం, ఆయన మధుర స్మృతులను గుర్తు చేసుకోవడం ఆనందదాయకమని, ఆయన సోదరుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి వ్యక్తిత్వవికాసానికి, ప్రజారంజక పాలనకు, మాటతప్పని మడమతిప్పని వ్యక్తిత్వానికి, జార్జి రెడ్డి స్ఫూర్తిప్రదాత అని, ఈ దివంగతనేతల ఆశయాలను ముందుకుతీసుకుని వెళ్లేందుకు, కంకణబద్ధులై, రాష్ట్ర ప్రగతికోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి జగన్ బాబుకు అందరూ బాసటగా నిలిచి, సంఘీభావం తెలపాలని జార్జి రెడ్డి సతీమణి వైయస్ భారతమ్మ





పేర్కొన్నారులి. దివంగత వైయస్ జార్జి రెడ్డి 24వ వర్ధంతిని పురస్కరించుకొని, వైయస్ కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో భాకరాపురంలోని, జార్జిరెడ్డి స్మారక ఐటిఐ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సంస్మరణ కార్యక్రమంలో వారు, జార్జిరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం దివ్యాంగులకు దుస్తులు పంపిణీ చేశారు. కళాశాల కార్యాలయంలో ఏర్పాటు చేసిన జార్జిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటింశించారు. ఈసందర్భంగా కళాశాల విద్యార్థులతో ముచ్చటిస్తూ, మన ముఖ్యమంత్రి జగనన్నను స్ఫూర్తిగా తీసుకుని, నిరంతర శ్రమ, కఠోరమైన పట్టుదల, లక్ష్యాన్ని సాధించాలనే వజ్ర సంకల్పంతో, కష్టపడిచదివి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు. అనంతరం కళాశాలలో విద్యార్థులకు, వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుమునుపు డిగ్రీ కాలేజి రోడ్డులోని వైయస్ సమాధులతోటలో ఉన్న జార్జిరెడ్డి సమాధికి, భారతమ్మ, డా" ఈసీ. గంగిరెడ్డి సతీమణి డా" ఈసీ. సుగుణమ్మ తదితర కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి, పుష్పగుచ్చాలు ఉంచి ఘననివాళి అర్పించారు. తదనంతరం సిఎస్ఐ పాస్టర్లు ఆనందరావు, మృత్యుంజయం, నరేష్ ఆధ్వర్యంలో జ్ఞాపకార్థ ప్రార్థనలు నిర్వహించి కీర్తనలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, ఎస్టేట్ మేనేజర్ వెంగమునిరెడ్డి, వైఎస్సార్ ఫౌండేషన్ జనార్దన్ రెడ్డి, పార్నపల్లె నాయుడు, ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ రవిశంకర్, అధ్యాపకులు ఆంజనేయులు, సాయి,రామచంద్ర, రాజగోపాల్ రెడ్డి, బ్రదర్ రఘుకర్, వేముల శ్రీనివాసరాజు, వికలాంగుల సంఘం నాయకులు వెంకట సుబ్బయ్య, సునీల్, గంగయ్య, వినయ్, బషీర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం

## - ఎస్.రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో సంబరాలు

మదనపల్లె,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరడంపై మదనపల్లె నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు జరిగాయి. గురువారం సాయంత్రం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలసి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నాయకులకు పంచి పెట్టారు. అలాగే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రెడ్డి సాహెబ్ సమక్షంలో పలువురు యువత కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఇందులో సయ్యద్ ఖాదర్ బాషా, షేక్ షాన్ వాజ్,ఏ. చరణ్,ఎన్.సాయి సందీప్,కె. బానుప్రఖాష్ రెడ్డిలు పార్టీలో చేరగా కండువాలు వేసి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్బంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని తాము మదనపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి నూతన జవసత్వాలు నింపి,పూర్వవైభవం తీసుకురావడానికి శక్తివంచన లేకుండా సేవలు అందిస్తానని ప్రకటించారు. అదేవిధంగా పార్టీ సానుభూతి పరులను,యువతను,గతంలో పార్టీలో పనిచేసి దూరంగా,తటస్థంగా ఉన్న వారిని తిరిగి పార్టీలోకి తీసుకురావడానికి చొరవ తీసుకుంటున్నామన్నారు. నేడు పార్టీ అభివృద్ధిలోకి రావాలంటే అది యువత పాత్ర లేకుంటే సాధ్యం కాదన్నారు. కావున పార్టీ ని



అన్నివర్గాలకు చేరువ చేయ డానికి పార్టీ శ్రేణులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని చెప్పారు. అనంతరం పలువురు పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఆంధ్రప్రదేశ్ లోనూ దాని ప్రభావం మెండుగా ఉంటుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను నియోజకవర్గంలో ప్రజలకు విస్తృతంగా చేరువ చేసి,గ్రామ స్థాయి నుండి బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ ఎస్.కె.బాషా, మీనా కుమారి,వై.సురేంద్ర రెడ్డి,మహబూబ్ పీర్,మొహమ్మద్ అలీ,మహమ్మద్ రఫీ,సయ్యద్ బేగ్,ముబారక్ ఖాన్,గంగులప్ప, మహమ్మద్, పీర్.ఎల్ చలపతి,ఎస్.అన్వర్ బాషా,పి.వెంకటరమణ, వై.రవి,బి.శరత్ కుమార్ రెడ్డి,పవన్ కుమార్ రెడ్డి,వై.ఈశ్వరి, పి.పాలేటి,సయ్యద్ ఖాసిం,సయ్యద్ బేగ్,ఆర్.నాగరాజు,అల్లా బక్షు,అర్బాజ్,భయ్యా రెడ్డి,ఎస్.సయ్యద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# మిచౌంగ్ తుఫాన్ వల్ల అరటి తోటలను పరిశీలించిన పంజం సుకుమార్ రెడ్డి

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలం ఎస్. ఉప్పర పల్లె గ్రామ పంచాయతీలో మిచౌంగ్ తుఫాను ప్రభావంతో భారీగా దెబ్బతిన్న అరటి తోటలను జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నష్టం నివేదికలను ప్రభుత్వానికి తెలియజేసి త్వరగా రైతులకు నష్టపరిహారం తొందరగా వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాలెం కోట రత్నమ్మ, సర్పంచ్ కవితా చంగల్ రెడ్డి, స్థానిక రైతులు తది తరులు పాల్గొన్నారు.



# బలిజ కులస్థుల మనోభావులు దెబ్బతీయడం టీడీపీ నాయకులు మానుకుంటే మంచిది



– బలిజ కులస్థులకు వైయస్ కుటుంబం సామాజిక అభివృద్ధిలో మొదటినుంచి తోడుగా వుంది

**పులివెందుల మేజర్ న్యూస్ :** బలిజ కులస్తులను కించపరచిన పులివెందుల టీడీపి శ్రేణులు బలిజ సంఘమ–వైస్సార్సీపీ అనుబంధం సంఘమ.. బలిజ కులస్థులకు వైయస్ కుటుంబం సామాజిక అభివృద్ధిలో మొదటినుంచి తోడుగా వుంది మీరు ఏమనుకున్నా సంఘానికి ఎటువంటి నష్టం లేదు..ఈరోజు సోషల్ మీడియాలో బలిజ సంఘాన్ని కించపరుస్తూ పోస్ట్ చేసిన టీడీపీ నాయకులు బొజ్జ మైసూరా రెడ్డి మరి కొంతమంది పులివెందుల బలిజల గురించి గానీ బలిజ సంఘం గురించి గానీ మీకు తెలియకపోతే మీ పార్టీ నాయకులని అడిగి తెలుసుకోండి.. అంతేకాకుండాపులివెందుల బలిజ సంఘం లో ప్రెస్ మీట్ పెట్టిన సంఘ పెద్దలు ఎవరు మీ నాయకుని దగ్గరకు వచ్చారో రస్తా విషయాన్ని ఎవరు ప్రస్తావించారో వారి వివరాలను తెలపకపోగా మీరు తప్పుడు ప్రచారం చేస్తూ,స్వార్ధ పూరిత తప్పుడు రాజకీయలు చేయడంటీడీపీ నాయకుల కు వెన్నతో పెట్టిన విద్య పై విషయం మీద మేము ఏక్కడ ప్రమాణానికి అయిన సిద్దమే మీరు కూడా సత్య నిరూపణకు సిద్ధమయితే రేపు 10 గ.0 కు అంకాలమ్మ గుడి దెగ్గరికి రావచ్చు ..ఇక సంఘం విషయానికి వస్తే పదవులు కొనుకొన్నారు,అని మాట్లాడారు,ఇది కొనడం కాదు,సంఘ అభివృద్ధి కోసం వెచ్చించే పద్దతిని,మా సంఘ పెద్దలు పూర్వకాలంలోనే నిర్ణయం చేసి నిర్వహిస్తూ వస్తున్నారు. ఖర్చు పెట్టె ప్రతి రూపాయి సంఘ శ్రేయస్సు అభివృద్ధి కోసమే దీక్ష గా ఉన్నాము అందులోఎటువంటి సందేహమే లేదు ...దేవర విషయానికి వస్తే డబ్బులు వసూలు చేసి దోచుకుం టున్నారు అని మాట్లాడం ముర్కత్వం లాగా వుంది. గురు ప్రసాద్ సంఘం ప్రెసిడెంట్గా జరిగిన కార్యక్రమాలలో దేవుని సొమ్ము తిన్న ఆనవాళ్లు కానీ సాక్షం కానీ మీరు చూపించగలరా సంఘం, బలిజ కులస్థుల మనోభావులు దెబ్బతీ యడం టీడీపీ మానుకుంటే మంచిది .దైవకార్యక్ర మాలను కూడా మీ రాజకీయ లబ్దికోసం వాడుకొం టున్నారు..బలిజ సంఘం వైస్సార్సీపీ అనుబంధ సంఘం అని మాట్లాడడంసంఘంనికించపరచడమే బలిజ సంఘంస్వతంత్రంగాఉండడమేకాదు కుల మతాలకు అనుగుణంగా సంఘ కార్యక్రమాలు చేస్తుంది . పులివెందుల బలిజలకు గాని బలిజ సంఘానికి గాని టీడీపీ చేసింది గుండు సున్నా ప్రతి ఒక్కబలిజ కులస్థులకుఈవిషయంతెలుసు.మీ చిల్లర రాజకీయం కు మా సంఘం లో ఎవరు భయపడేవారు లేరు.మీ చిల్లర రాజకీయాలు చేయడానికి ,వేరే మార్గాలను వెతుకోండి, అంతేకాని బలిజసంఘం, దేవరకార్యక్రమాన్ని,అడ్డుపెట్టుకుంటే,మీకు ఒరిగే దేమీ లేదు అని సంఘ యువజన అధ్యక్షులు గూడూరుజగన్సంఘసభ్యులుమహేష్ చెప్పుకొచ్చారు.

# ముందస్తు క్రిస్మస్ వేడుకలు




**పులివెందుల అర్బన్ మేజర్న్యూస్ :** పులివెందులలోనిప్రభుత్వమహిళా డిగ్రీ కళాశా లలోముందస్తుక్రిస్మస్వేడుకలు జరిపారని కళాశాల ప్రిన్సిపల్ డా.బి.శ్రీని వాసులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జె.ఎన్.టి.యు.లోనున్న ఆంగ్ల విభా గాధిపతిడా. ఎమ్. సాంబయ్యహాజరై మాట్లా డుతూ సమస్త మానవాళి దైవిక ప్రేమను కలిగి వుండాలని, క్రిస్మస్యొక్క ప్రాముఖ్యతను విద్యా ర్థులకువి వరించండి.ఈ కార్యక్రమానికి అధ్యా పక, అధ్యా పకేతర సిబ్బంది విద్యార్థినులుపాల్గొన్నారు.కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

# జిల్లా రీ సర్వే ప్రాసెసింగ్ కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ గిరీష పిఎస







**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లా రీ సర్వే ప్రాసెసింగ్ కేంద్రాన్ని గురువారం ఉదయం స్థానిక రాయచోటి కలెక్టరేట్ వెనక వైపు ఉన్న సర్వే విభాగ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా ప్రార ంభించిన రీ సర్వే ప్రాసెసింగ్ కేంద్రాన్ని జిల్లాలోని సర్వేయర్లందరూ ఉపయోగించుకోవాలని, రీ సర్వే కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచిం చారు. జిల్లాలోని సర్వేయర్లు అందరికీ ఉపయోగ కరమైన ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు అసిస్టెంట్ డైరెక్టర్ జయరాజ్ ను అభినందించారు. సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జయరాజ్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న సర్వేయర్లు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సర్వే శాఖ కమిషనర్ సిద్ధార్థ జైన్ ఐఏఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లా కేంద్రం రాయచోటిలో ప్రాసెసింగ్ కేంద్రాన్ని ప్రారంభిం చాలని అనుకున్నామని, జిల్లా కలెక్టర్ గారి సహాయ సహకారంతో ఈ కేంద్రాన్ని ని ప్రారంభించినట్లుగా తెలిపారు. ఈ కేంద్రం ద్వారా జిల్లాలోని అనేక చోట్లలో పనిచేస్తున్న సర్వేయర్లు జిల్లా కేంద్రానికి వచ్చి వారి రీ సర్వే కి సంబ ంధించిన పనులను పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, సర్వే శాఖ ఏడి జయరాజ్, సర్వే శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కలియుగ దైవం వెంకటరమనుడి కళ్యాణం కమనీయం

10,000 మంది భక్తులకు అన్నదానం







**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణంలో వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గత ఐదు రోజులుగా జరుగుతున్న అష్ట బంధన మహా కుంభభిషేకం కార్యక్రమంలో భాగంగా గురువారం ఆరవ రోజుదేవదేవుడైన కలియుగ దైవం శ్రీదేవి, భూదేవి సమేతవెంకటరమణుడు కళ్యాణం అంగరంగ వైభవంగా తేలూరు గ్రామానికి చెందిన బివిఎస్ ఆర్ లారీ ట్రాన్స్పోర్ట్ యజమాని భారతి సిమెంట్ కాంట్రాక్టర్ బివిసుబ్బారెడ్డి ఆయన సతీ మణి వెంకట ప్రమీల, చంద్ర ఓబుల రెడ్డి సతీమణి నారాయణమ్మ, లక్ష్మిరెడ్డి ఆయన సతీమణి లత, మన్మధ రెడ్డి ఆయన సతీమణి మహాలక్ష్మి, ప్రహల్లాద రెడ్డి ఆయన సతీమణి లత, కిరణ్ రెడ్డి ఆయన సతీమణి మమత భూమి రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు వరదాచార్యులస్వామిశ్రీదేవిభూదేవి సమేత వెంక టేశ్వర స్వామికళ్యాణాన్ని నిర్వహిం చారు.స్వాముల వారి కళ్యాణాన్ని తిలకించేందుకు పట్టణంలోని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించిస్వామివారితీర్థప్రసాదాలను అందుకున్నారు .అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి భూమిరెడ్డి బ్రదర్స్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి వేల మంది భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని అందుకున్నారు. ముందుగా తెల్లవారుజామున ఆలయ అర్చకులు వరదా చార్యులుస్వామివారికిప్రత్యేక పూజలు నిర్వహిం చారు.సాయంకాలం గ్రామోత్సవాన్ని నిర్వహించారు.

# రాచాయపేటలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రోగ్రాం...



**బద్వేల్ మేజర్న్యూస్ :** రాచ్చాయాపేట రైతు భరోసా కేంద్రంలొ మండల స్పెషల్ ఆఫీసర్ మర్రిపాటి నాగరాజ, ఈఓపిఆర్డి హసీనా ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా అన్ని శాఖల అధికారులు పాల్గొని ఆయా శాఖల అధికారులు సంభంధిత కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాల గురించి వివరించారు వ్యవసాయ శాఖ ద్వారా పిఎం కిసాన్, మట్టి నమూనా ల గురించి,జాతీయ ఆహార భద్రత మిషన్, నానో యూరియా, పిఎంకేఎస్వై తదితర పథకాలు వాటి ఉపయోగాల గురించి స్పెషల్ ఆఫీసర్ నాగరాజ వివరించారు, అలాగే ఆరోగ్య శాఖ సంబందించి ఆయుష్మాన్ భారత్ పథకం గురించి డాక్టర్ తెలియజేసారు ఈ ప్రోగ్రాం లొ విద్యార్థులను పిలిపించి కిసాన్ డ్రోన్ గురించి వివరించి మీ తల్లిదండ్రులకు మీకు తెలిసిన రైతులకు డ్రోన్ ఉపయోగాల గురించి తెలియజేయండి అని విద్యార్థులతో ముఖాముకి ప్రోగ్రాం పెట్టారు ఈ కార్యక్రమం లొ సచివాలయం సిబ్బంది నికిత, వెంకటసుబ్బయ్య, మహిళా పోలీస్,రవి, వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్య,ఆర్బికే మిత్ర ఫణీంద్ర, బిజెపి నాయకులు వనం నరసింహులు,వైసిపి నాయకులు సాంబశివరెడ్డి, సర్పంచ్ సుబ్బారాయుడు, వాలంటీర్లు,గ్రామ రైతులు పాల్గొన్నారు.



# పొదుపు సంఘాల మహిళలకు చేయూత

జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆటోలు పంపిణీ



**వల్లూరు మేజర్న్యూస్ :** అన్ని రంగాల్లో మహిళలు అభివృద్ధి చెందేం దుకు పొదుపు సంఘాల ద్వారా ఎస్సీ స్పెషల్ ఉన్నతి పథకం కిందమంజూరుచేసిన రుణం తో జిల్లా కలెక్టర్ విజయ రామరాజు చేతుల మీదుగా గురువారంమహిళలకు ఆటో లను అందజేశారు. మండలం లోని తప్పెట్ల గ్రామ సమాఖ్య విశ్వా స్వయం సహాయక సంఘం ప్రశాంతి అనే మహిళ సభ్యురాలకు ఆటో కొనుగోలుకు రుణం మం జూరు చేశారు లబ్ధిదారుని వాటా రూ27,952 వేలు కాగా ఎస్సీ స్పెషల్ ఉన్నతి పథకం కింద రూ2,48,000 లక్షలు అందించడం జరిగింది వల్లూరు గ్రామ సమాఖ్య దాస్, ఎస్. హెచ్. జి నందు వై. లక్ష్మీదేవి అనే సంఘం సభ్యురాలికి ఉన్నతి పథకం కింద ఆటో కొనుగోలు కోసం యూనిట్ మొత్తం రూ3,35,190 లక్షలు కాగా లబ్ధిదా రుని వాటా కింద రూ33,590 వేలు చెల్లించడం జరిగింది మహిళలు కూడా ఆటో ద్వారా జీవనాధ ఉపాధి పొందెందుకు ఈ రుణం అందజేసినట్లు మండల స్వయం సహాయక సంఘాల ఏపీఓ తెలిపారు..

# మదనపల్లి వన్ టౌన్ సిఐగా వల్లి బసు



**మదనపల్లి క్రైమ్ మేజర్న్యూస్ :** మదనపల్లి వన్ టౌన్ సిఐగా టి. వల్లి బసు గురువారం బాధ్యతలు స్వీకరిం చారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న సీఐ మహబూబ్ బాషా అన్నమయ్య జిల్లా రాయచోటిఎస్పీ కార్యా లయానికి విఆర్ కు వెళ్లారు. దీంతో మదనపల్లి ఒకటవ పట్టిన సీఐ పోస్టు ఖాళీగా ఉండ డంతోజిల్లాఎస్పీకృష్ణారావుఆదేశాలమేరకు వన్ టౌన్ సీఐగా టీ వల్లిబసు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజల శాంతిభద్రతలకోసంఅందరూసమిష్టిగా పనిచేయాలని వల్లిబసు కోరారు.



**కడప మేజర్ న్యూస్ :** కడప నగర శివారులోని 3వ డివిజన్ ఆటోనగర్ లో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమం నిర్వహించిన టిడిపి పోలీస్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ అనే కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేసిన టిడిపి పోలీస్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డి వైసీపీ ప్రభుత్వం పైన వ్యతిరేకత పెరిగిపోయింది. చంద్రబాబు నాయుడును గెలిపించేందుకు ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం.వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరు...ప్రజలు ఎన్నికలు ఎప్పుడెప్పుడు వస్తాయని ఎదురుచూస్తున్నారు.కడప నగరం మొత్తం రోడ్లు డ్రైనేజీ అస్తవ్యస్తంగా మారిపోయింది.ప్రజల సమస్యలను స్థానిక ఎమ్మెల్యే గాలికి వదిలేశాడు.నామ్ కే వాస్తే డిప్యూటీ సీఎం పదవి.నగరంలో ఎక్కడికి వెళ్లినా కూడా తెలుగుదేశం పార్టీకి ప్రజలు నిరాజనులు పలుకుతున్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలి.

## సైబర్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ అవేర్ నెస్ కార్యక్రమం

– ఎస్సై రోషన్



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సై ఫర్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ అవేర్నెస్ కార్యక్రమాన్ని ఎస్సై రోషన్ అధ్యక్షతన నిర్వహించారు. వాటిలో భాగంగా గురువారంసెక్యూరిటీ సేఫ్టీ కార్యక్రమం లో బాగంగా సింహాద్రిపురం ఎస్సై రోషన్ జడ్పీహెచ్ హై స్కూల్ సింహాద్రిపురం నందు పిల్లలకి రాగింగ్, మొబైల్ ఫోన్ వాడకంలో సైబర్ నేరాల గురించి, క్రమశిక్షణ గురించి దిష అప్ ఉపయోగాల గురించి స్కూల్ పిల్లలకి తెలియజేసి వారి సమస్యలు తెలుసుకోవడం అయినది. సదరు కార్యక్రమం లో స్కూల్ హెడ్ మాస్టర్, టీచర్లు, మహిళ పోలీస్ వారు స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## మామిడిలో సస్యరక్షణ చర్యలు చేపడితే మంచి దిగుబడులు

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** మామిడిలో సస్యరక్షణ చర్యలు చేపడితే మంచి దిగబడులు పొందవచ్చునని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ మానస పేర్కొన్నారు. గురువారం కోనంపేట మామిడి కంది కూరగాయ పంటలైన టమోటా వంగ మిరప పంటలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో వర్షాలు అధికంగా కురుస్తున్నందు వలన మామిడిలో పూత రావాలంటే ఆలస్యం అవుతుందనీ, పూత రావాలంటే13బీ0:14 రకం మందును 20 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలన్నారు. మామిడిలో పక్షి కన్ను పురుగు ఎక్కువగా ఆశించే కాశం ఉందని ఇదే రకం మందును పిచికారీ చేయాలన్నారు. జనవరి ఫిబ్రవరి మార్చి మాసాలలో పూత వచ్చే అవకాశలు ఉన్నాయని మామిడి రైతులుసేద్యంచేయించిచూడను శుభ్రంగా ఉంచాలన్నారు. ఈ వర్షాకాలంలో కూరగాయపంటల్లోముఖ్యంగాబూజుతెగులుసోకేఅవకాశంఉందని 19:19: 19రకంమందులనుపిచికారీచేయాలన్నారు. కార్యక్రమంలో ఏరువాక కేంద్రం విస్తరణాధికారి డాక్టర్ లక్ష్మీదేవి వి హెచ్ హరిత రైతులు పాల్గొన్నారు.



## ముస్లిం మైనారిటీల ఐక్యతను స్థానిక నేతలు దెబ్బతిస్తున్నారు

– మైనారిటీ నాయకులు మహబూబ్ ఖాన్




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లె నియోజకవర్గంలో ముస్లిం మైనారిటీల ఐక్యతను స్థానిక టిడిపి నేతలు దెబ్బతిస్తున్నారని టిడిపి మైనారిటీ నాయకులు మహబూబ్ ఖాన్ ఆరోపించారు.గురువారం అయన స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టిడిపిలో చంద్రబాబు నాయుడును చూసి,పార్టీ మైనారిటీలకు అధిష్టానం ఇచ్చే గౌరవం వల్లనేకొనసాగుతున్నారనిఅంతేకానీస్థానికనాయకులను చూసి కాదన్నారు. గతంలో టిడిపికి మైనార్టీ ఓట్లు కంచు కోటలా ఉంటే నేడు అందుకు భిన్నంగా మారిందని పేర్కొన్నారు.త్వరలో ఎన్నికలు సమిపిస్తున్న నేపథ్యంలో పార్టీలో మైనారిటీలకు సముచిత స్థానం కల్పించి ఓటు బ్యాంకు కాపాడుకొనే విధంగాచర్యలుతీసుకోవాలనికోరారు.మదనపల్లెలో జరిగిన ముస్లిం మైనారిటీ సదస్సుకు ముస్లిం మైనారిటీలను ఆహ్వానించకపోవడం తగదని,పార్టీలో కొత్త వారికితప్పసీనియర్లకుచోటు లేకపోవడం సమం జసమేనా అని ప్రశ్నించారు.

## వికసితభారత్ సంకల్ప యాత్ర

**జమ్మలమడుగు అర్బన్ మేజర్ న్యూస్:** దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా గురువారం మండల పరిధిలోని గుడి చెరువు గ్రామంలోవికసిత భారత సంకల్ప యాత్రను నిర్వహించారు మాజీ మంత్రి ఏపీ బీజేపీ ఉపాధ్యక్షులుఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవోజ్ఞానసుందరమ్మ వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కేంద్ర అభివృద్ధి సంక్షేమ పథకాలను వారు ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈనరసింహులు ఏపీవో పద్మా వతి, బిజెపి జమ్మలమడుగు అసెంబ్లీ కన్వీనర్ కొండయ్య, రాయలసీమ మైనార్టీ మోర్చా జోనల్ ఇన్చార్జి మహమ్మద్ రఫీ పట్టణ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి కిసాన్ మోర్చా లక్ష్మీనారాయణ శేషారెడ్డి పుల్ల సర్పంచి గుడి శేఖర్ రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## వృద్ధులకు దుస్తులు పంపిణీ కార్యక్రమం

–ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ గీత,తోమాస్ రెడ్డి

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలం టేకూరుపేట విచారణలోని పునీత జోజప్ప గారి దేవాలయంలో విచారణలోని గ్రామాల నుండి వచ్చిన వృద్ధులు 120 మందికి పోరుమామిళ్లలోని ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతులు వృద్ధులకు ఉచితంగా దుస్తులను పంపిణీ చేశారు. వాటిని సంస్థ ప్రతినిధులు జి. శ్రీకాంత్ రెడ్డి, ఎల్. ప్రసాద్ రెడ్డి లు వృ ద్ధులకు అందజేశారు. ఈ సందర్భముగా వీరు మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా ఈ ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని వాటిలో భాగంగానే ఈ పండుగ సమయాలలో దుస్తులు పంపిణీ కార్యక్రమం కూడా చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలోవిచారణ గురువులు రెవరెండ్. ఫాదర్. అనిల్ ,గ్రామాల నుండి వచ్చిన వృద్ధులు హాజరై సంస్థ వ్యవ స్థాపకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## సామాజిక సాధికార యాత్రను విజయవంతం చేయండి



**చెన్నూరు మేజర్‌న్యూస్:** ఈ నెల 10వ తేదీన చెన్నూరులో నిర్వహించనున్న సామాజిక సాధికార యాత్రను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ మేరకు ఎమ్మెల్యే మండలకేంద్రంలోనిపంచాయతీ కార్యాలయంలోని పార్కులో పార్టీ నాయకులతో గురువారం సాయ ంత్రం ఆయన సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ స్థాయిలో చెన్నూరు కొండపేట బ్రిడ్జి పైన సామాజిక సాధికార యాత్ర పార్టీ ఆదేశానుసారంనిర్వహించనున్నట్లు చెప్పారు. అందుకుసంబంధించి అందరం కలిసి కట్టుగా యాత్రను విజయవంతం చేద్దామని విజ్ఞప్తి చేశారు.గ్రామాల నుంచి వైఎస్సార్‌సీపీ శ్రేణులు భారీగా తరలివచ్చి పార్టీ పెద్దలు చెప్పిన సామాజిక అంశాలను శ్రద్ధతో విని గ్రామాల్లో ప్రజలకు వాటిని వివరించాలని సూచించారు. 10వతేదీ మధ్యాహ్నం 2గంటలకుకొండపేటబ్రిడ్జిపై సభ నిర్వహించనున్నట్లుతెలిపారు.మండలంలోనిఅన్ని పంచాయతీ నాయకులతో అవసరమైన ఏర్పాట్ల పై చర్చించారు.మండల నాయకులు,అన్ని పంచాయతీల నాయకులు పాల్గొన్నారు.



## మీచౌంగ్ తుఫాను వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**దువ్వూరు, మేజర్ న్యూస్:** జిల్లాలో మీచౌంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే అందుకోవాలని ఎపి రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి కోరారు.బుధవారం దువ్వూరులో జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ కడప జిల్లాలో వర్షాలు లేక బోరు బావులు కింద సాగుచేసిన వరి పంట చేతికందే సమయంలో తుఫాను దాటికి రెండు రోజులుగా కురిసిన వర్షానికి వరి పంట నేలకు వరికి వర్షానికి మునిగిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. చాలామంది రైతులు కోసి పంట చేలలో కుప్పలుగా పోయడంతో ధాన్యం రంగు మారడంతో వ్యాపారులు ముందుకు రాలేదని, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో తక్షణమే కొనుగోలు చేయాలన్నారు. ఉద్యానవన పంటలైన బొప్పాయి, అరటి, టమోటా, పంటలకు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. అన్ని మండల వ్యవసాయ శాఖ అధికారులు పంటలను పరిశీలించి నష్టపోయిన రైతుల జాబితా తయారుచేసి జిల్లా అధికారులకు అందజేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పంట నష్టపోయిన ప్రతి రైతుకు సహాయం అందిస్తానని తెలిపారు .ఇప్పటికైనా జిల్లాలోని ప్రజాప్రతినిధులు స్పందించి జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.





తుఫాన్ వల్ల నేలకొరిగిన వరి పంట, ఏపీ రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి

# సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి



### గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే....

**రాజుపాళెంమేజర్ న్యూస్:** ఇప్పటివరకు జగనన్న ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటర్లు కృషి చేయాలని మండల వైసీపీ అధ్యక్షులు గుద్దేటి రాజారాం రెడ్డి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం టంగుటూరు గ్రామంలో ఏపీకి జగనే ఎందుకుకావాలంటేకార్యక్రమాన్ని మండలవైసిపియువ నాయకులు ముడియం గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ సెంటర్లో వైసీపీ జెండా ఎగరవేసి, సచి వాలయం వద్ద డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన గ్రామసభలో రాజారాం రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జగనన్న ప్రభుత్వం ద్వారా అందించిన సంక్షేమ పథకాలు,,అభివృద్ధిని ప్రజలకు వివరిం చాలన్నారు ఈ ప్రభుత్వం ద్వారా. టంగుటూరు గ్రామపంచాయతీకి 41 కోట్లు ప్రయోజనం జరిగిందన్నారు. కోట్లాది రూపాయలు ఈ పంచాయతీకి జగనన్న అందించారంటే ప్రజలు కూడా వైసిపి పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకురావాలన్నారు. ఇంచార్జి ఎంపీపీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం అందించని సహాయం రైతులు, ప్రజలకు అందించడం జరిగిందన్నారు ఏపీలో మరోమారు ఫ్యాన్ గాలి విస్తోందని అన్ని రకాల ప్రయోజనాలు ప్రజలకు అందుతాయి అన్నారు ఈ కార్యక్రమంలో ఈవో పి ఆర్ డి షాకీర్ అలీ ఖాన్ సచివాలయం కన్వీనర్ వెలవలి శేఖర్ రెడ్డి సోమేశ్వర స్వామి చైర్మన్ గోనా వెంకటసుబ్బారెడ్డి, గ్రామ వైసిపి నాయ కులు భాస్కర్ రెడ్డి ,నరసింహారెడ్డి, జయరామకృష్ణయ్య పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# ప్రభుత్వమే లారీల పార్కింగ్ స్థలానికి అనుమతి ఇచ్చింది

### – తమపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం మానుకోండి – లారీ అసోసియేషన్ నాయకులు హితవు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** లారీలు పార్కింగ్ కోసం ప్రభుత్వమే ఆ స్థలానికి అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని లారీ అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు.మదనపల్లె మండలం వలసపల్లె సమీపంలోని సర్వే నంబర్ 711/1లో ఉన్న 1.83 ఎకరాల ప్రభుత్వ భూమి విషయమై లారీ అసోసియేషన్ నాయకులు,వలసపల్లె గ్రామస్తుల మధ్య కొద్ది రోజులుగా వివాదం నడుస్తున్న విషయం తెలిసిందే.ఈనేపథ్యంలో ఇరువర్గాలు ఒకరిపై మరొకరు వ్యక్తిగత ఆరోపణలు చేస్తుండడంతో వివాదం ముదిరింది.దీంతో గురువారం లారీ అసోసియేషన్ నాయకులు పార్కింగ్ స్థలంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మాదిని కొండ సమీపంలో స్థలాన్ని బాడుగకు తీసుకుని అక్కడ పార్కింగ్ చేసుకునే వాళ్లమన్నారు.ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు పార్కింగ్ కోసం స్థలానికి అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు.ఈ మేరకు 1.83 ఎకరాల స్థలంలో లారీలను పార్కింగ్ చేసుకున్నా మన్నారు.లారీల పార్కింగుతో పలు కుటుంబాలకు ఉపాధి దొరుకుతుందని చెప్పారు.దీన్ని చూసి ఓర్వలేని వలసపల్లెకు చెందిన వైసీపీనేతనాగరాజరెడ్డిగ్రామస్తులనుపోగు చేసుకుని తమపై ఆరోపణలు చేస్తున్నాడని వాపోయారు. పైగా ఎమ్మెల్యే నవాజ్ బాషా ఆ భూమిని కబ్జా చేసి లారీ పార్కింగ్ కోసం కేటాయించినట్లు వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నాడని మండి పడ్డారు.అసోసియేషన్ ప్రతినిధులు వినతి మేరకు ప్రభుత్వమే ఆ స్థలానికి అనుమతి ఇచ్చిందని,ఇందులో ఎమ్మెల్యేకు ఎలాంటిసంబంధం లేదని స్పష్టం చేశారు. వ్యక్తిగత ఆరోపణలుచేస్తూఎమ్మెల్యేపైబురద చల్లడం పనులు మానుకోవాలని హితవు పలికారు. లేకుంటే తాము కూడా అదేస్థాయిలో స్పందించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో లారీ అసోసియేషన్ నాయకులు సుధాకర్ నాయుడు, మహబూబ్‌పీర్,సురేంద్రనాయుడు, వలసపల్లె గ్రామస్తులు మహేష్ రెడ్డి,గంగులరెడ్డిలు పాల్గొన్నారు.

# వంద శాతం హామీలను నెరవేర్చిన ఘనత సీఎం జగనన్నదే

### – ఎమ్మెల్యే నవాజ్ బాషా వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** వంద శాతం హామీలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిదేనని మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ బాషా కితాబునిచ్చారు.గురువారం మండలంలోని తట్టివారి పల్లి పంచాయతీ,వెంకప్ప కోటలో సర్పంచ్ సిద్ధల దీప వేమారెడ్డి ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ తట్టి శ్రీనివాసులు రెడ్డితో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే నవాజ్ బాషా మాట్లా డుతూ మేనిఫెస్టోను భగవద్గీత,ఖురాన్, బైబిల్ తదితర పవిత్ర గ్రంథాలతో సమా నంగా భావించి ఆర్థికంగా ఎన్ని ఇబ్బం దులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను చెప్పిన సమయానికి అమలు చేసిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. కుల,మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం వైయస్సార్సీపినేనన్నారు.ప్రజల సంక్షేమం కోసం నిర్విరామంగా పని చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరోసారి గెలిపించుకుందా మని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం సర్పంచ్ సద్దల దీపావేమారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే నవాజ్ బాషా సహకారంతో పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామన్నారు.ముఖ్యంగా పంచాయతీలో మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్దపీట వేశామన్నారు. భవిష్యత్తులో పంచాయతీని మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామ న్నారు.ఇందులో భాగంగా ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

# విధులను సక్రమంగా నిర్వహించాలి



**కొండాపురం మేజర్ న్యూస్ :** పోలీసులు తమ విధుల విషయంలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా సక్రమంగా నిర్వహించాలని కొండాపురం పోలీస్ స్టేషన్ లో ట్రైనింగ్ డీఎస్పీ శ్రీకాంత్ తెలిపారు. పోలీసుల బాధ్యత ఎంత విలువలతో కూడుకున్నదని పోలీసులే ప్రజాస్వామ్య పరిరక్షణకు పట్టుకొమ్మలని, సమాజాన్ని చెడుదారిలో నడవకుండా చూడవలసిన బాధ్యత పోలీసులపై ఉన్నది కాబట్టి పోలీసులు తమ విధుల విషయంలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండాపని చేయాలని సూచించారు. విధులలోని పోలీసులకు అనుకోని విధంగా సమస్యలు ఎదురైన ఉన్నతాధికారులకు వెంటనే తెలియ చేయాలని సూచించారు.పోలీసులుప్రజలతోస్నేహపూర్వకంగానడచుకోవాలనిచూచిం చారు.కార్యక్రమంలోసిఐవి.వేణుగోపాల్,యస్సైయోగేంద్రపోలీసులు పాల్గొన్నారు.

# సిద్దవటం ఎస్సైగా పెద్ద ఓబన్న బాధ్యతలు స్వీకరణ



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** సిద్దవటం ఎస్సైగా పెద్ద ఓబన్న గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న లక్ష్మీనారాయణ వీఆర్ కు బదిలీ అవడంతో ఆయన స్థానంలో వల్లూరులో పనిచేస్తున్న పెద్ద ఓబన్న సిద్దవటం ఎస్సైగా బదిలీ అయి బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు తీసుకున్న ఎస్సై మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. క్రికెట్ బెట్టింగ్, మట్కా, పేకాట నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామాల్లో ఎర్రచందనం, ఇసుక వంటివి అక్రమ రవాణా జరుగుతున్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం సిద్దవటంలో వాహనాల తనిఖీ చేశారు.

# పుస్తకావిష్కరణ సభలో ఘన సన్మానం



**వేంపల్లె మేజర్‌న్యూస్:** మిణుగురులు పుస్తకావిష్కరణ సభలో డాక్టర్ షేక్ ఇబ్రహీంనుఘనంగాసన్మానించారు.గురువారంకడపలోనిసిపి బ్రౌన్ గ్రంథాలయంలోజరిగిన ఈ కార్యక్రమంలో యోగి వేమన విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ వినోదిని, ప్రొఫెసర్ చల్లపల్లి స్వరూప రాణి, ప్రజా వైద్యులు డాక్టర్ ఓబుల్‌రెడ్డి,గోపాల్‌రెడ్డి,రమణ,లెనిన్ బండి ప్రసాద్ లు డాక్టర్ షేక్ ఇబ్రహీంని శాలువతో సత్కరించారు. అనంతరం మెమోంటో ప్రధానం చేశారు.

# ఈనెల 11న మండల సర్వసభ్య సమావేశం

**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** ఈనెల 11 వ తేదీన మండల సర్వసభ్య సమావేశంవహిస్తున్నట్లుఎంపీడీవో నా రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమానికి రాయచోటి శాసనసభ్యుడు గడికోట శ్రీకాంత్ రెడ్డి, ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి అన్ని శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని ఆయన తెలిపారు.

# మంచాల సునీతమ్మ పోరాట ఫలితంగా సిమెంట్ రోడ్డు నిర్మాణం



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు మండలం గూడెంచెరువు గ్రామంరాజీవ్ నగర్ 8వ వార్డు మెంబర్ శ్రీమతి మంచాల సునీతమ్మ పోరాట ఫలితంగా ఎనిమిదవ వార్డులో సిమెంట్ రోడ్డు వేయడం జరుగుతుందని బిజెపి నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా రాజీవ్ నగర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో జమ్మలమడుగు అసెంబ్లీ కన్వీనర్ కొండయ్య,బిజెపి ఎస్సీ మోర్చా స్టేట్ మీడియా కన్వీనర్ మేకల ఆంజనేయులు మాట్లాడుతూ గతంలో జిల్లా కలెక్టర్‌కి జగనన్న చెబుదాం కార్యక్రమంలో పలుమార్లు ఫిర్యాదు చేయడం ద్వారా సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించినందుకుసునీతమ్మకిఅభినందనలుతెలిపారు రాబోయే రోజుల్లో తన వార్డులోని సమస్యలనుపరిష్కరించివార్డుప్రజలమన్ననలు పొం దాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేష్, బిజెపి నాయకులు నూకల లక్ష్మి నారాయణ, ఓరుగంటి పెద్దులయ్య, భాస్కర సుధాకర్, బాషా పాల్గొన్నారు

# జాతీయస్థాయి తైక్వాండో పోటీలలో సత్తా చాటిన కడప జిల్లా క్రీడాకారులు

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** డిసెంబర్ 1వ తేదీ నుండి 3వ తేదీ వరకు ఉత్తరాఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్ లో జరిగిన సబ్ జూనియర్ కాడెట్ జాతీయస్థాయి తేక్వాండో పోటీలలో కడప జిల్లా పోరుమామిల్ల నుండి మాష్టర్ నాయబ్ రసూల్ వారి విద్యార్థులు 4 గురు క్రీడాకారులు పాల్గొని సబ్ జూనియర్ అండర్ 21 కేటగిరీలో నదీష్ బంగారు పతకం, కాడేట్ అండర్ 33 కేటగిరీలో అబూబకర్ కాంస్య పతకాన్ని గెలుచుకన్నారు. ఈ పోటీలలో అన్ని రాష్ట్రాలనుండి 650 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. గెలుపొందిన క్రీడాకారులను తేక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ సెక్రెటరీ ప్రభాత్ కుమార్ శర్మ తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీ శ్రీహరి అభినందనలు తెలిపారు. ఈ శుభసందర్భముగా కడప జిల్లా తేక్వాండో ప్రెసిడెంట్ బి. శివశంకర్ రెడ్డి జిల్లా సెక్రటరీ నాయబ్ రసూల్ హర్షం వ్యక్తం చేశారు.ఈ టోర్నీలో సుభాష్ కోచ్‌గా వ్యవహరించడం జరిగింది.



## బైకు అదుపు తప్పి పడి వ్యక్తి దుర్మరణం



**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** బైకు అదుపుతప్పి పడి ఓ వ్యక్తి మృత్యు వాత పడ్డ విషాదకర సంఘటన గురువారం రాత్రి మొలకలచెరువులో చోటు చేసు కుంది. మృతుని కుటుంబ సభ్యు లు ములకలచెరువు ఎస్ఐ గా యత్రి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మొలకల చెరువు పట్టణంలోని కేజీఎన్ టమాటా మండి సమీపంలో కాపురం ఉంటున్న అజ్మీర్ (45) సొంత పని మీద బైకులు కదిరి రోడ్డులోని శిక్రమానపల్లి వద్దకు వెళ్లాడు. పని ముగించుకుని తిరిగి బైక్లో ఇంటికి వస్తుండగా మార్గమధ్యంలోని మొలకలచెరువు వద్ద ఎదురుగా వస్తున్న వాహనానికి సైడ్ ఇవ్వబోయి బైకు అదుపు తప్పడంతో పడి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితులని స్థానికులు కోటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడని ఆస్పత్రి వైద్యులు తెలిపారు. మృతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఘటన సమాచారం అందుకున్న మొలక చెరువు ఎస్ఐ గాయత్రి మృతదేహాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బద్వేల్ పట్టణంలో యదేచ్ఛగా భూకబ్జాలు జరుగుతున్న పట్టించుకోని రెవిన్యూ అధికారుల వైన్యం

కల్వర్టులు రహదారులు ఆక్రమిస్తూ పట్టపగలే భూకబ్జాలకు పాల్పడుతున్న చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు



**బద్వేల్ మేజర్ న్యూస్ :** గురువారం బద్వేల్ పట్టణంలో అబ్బుసాయిపేటకు వెళ్లే దారికి ఎదురుగా సర్వేనెంబర్ 1554 లో కల్వర్టుమరియు రాస్తాపట్టపగులే భూ కబ్జాకు పాల్పడి అక్రమ కట్టాలు కట్టుకున్న రెవిన్యూ యంత్రాంగం కళ్ళు మూసుకుని వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్ డిమాండ్ చేశారు గురువారం సిపిఐ నాయకులు జరుగుతున్న భూకబ్జాపై బద్వేల్ తాసిల్దార్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో బద్వేల్ పట్టణంలో చెన్నంపల్లి గ్రామ పొలంమరియు గోపవరం మండలం లో ఏదేచ్ఛగా భూ కబ్జాలు జరుగుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేకపోవడం రెవెన్యూ యంత్రాంగా వైఫల్యం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు భూకబ్జాదారులకు అడ్డుకట్ట వేశామని చెబుతున్న రెవెన్యూ యంత్రాంగం ఈరోజు భూకబ్జాదారులకు వంత పాడడం ఎంతవరకు సమంజసం అని వారు అన్నారు అంతేకాకుండా ఈరోజు భూకబ్జాదారుల పట్ల రెవెన్యూ యంత్రాంగం వైఖరి ఏవిధంగా ఉందంటే కంచేసేను మేసేవిధంగా ఉందని ఈ విధానాన్ని చూస్తుంటే సిగ్గుచేటని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే స్థలానికి సంబంధించి గతంలో పనిచేసినటువంటి ఇద్దరు తాసిల్దారులు మల్లికార్జున్ రెడ్డి రమణారెడ్డి ఇది నిజంగా అక్రమ కట్టడాలే అని అక్రమ కట్టడాలను అప్ప టికప్పుడు జెసిబిలతో తొలగించిన వైనం బద్వేలు ప్రజానీకానికి మొత్తానికి తెలుసు అయినప్పటికీ ఈ రోజున ఎలాంటి ఉత్తరవులతో భూకబ్జాదారుడు కడుతున్నారో బద్వేల్ ప్రజానీకానికి మరియు ప్రజా సంఘాలకుపార్టీలకు రెవెన్యూ యంత్రాంగం జవాబు చెప్పాల్సిన అవసరం ఉందని వారు అన్నారు చెప్పలేని పక్షంలో రెవిన్యూ అధికారులపై భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సమితి సంప్రదించి ఈ భూకబ్జాలకు అడ్డుకట్టే వేసే విధంగా ముందుకు వెళతామని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి చంద్రమోహన్‌రాజు పట్టణ కార్యదర్శి బాలు ఏరియా కార్యవర్గ సభ్యులు పి.వి.రమణ, జివిఎల్‌నరసింహ పెంచలయ్య,సంజీవ్ నాగసుబ్బయ్య పాల్గొన్నారు

## బత్యాల కుటుంబసభ్యులతో కలిసి నూతన గృహంలో పాలు పొంగించారు



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** గురువారం నాడు రాజంపేట పట్టణం లోని జి.ఎం.సి క్లబ్ సమీపంలో మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ , బత్యాల చంగల్ రాయుడు వారి కుటుంబసభ్యులతో కలిసి నూతన (బత్యాల భవన్) గృహప్రవేశ మహోత్సవంలో భాగంగా ముందుగా పాలు పొంగించి రాజంపేట నియోజకవర్గ టిడిపి కార్యాలయాన్ని అక్కడికి మార్చడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు టిడిపి నేతలు బత్యాల రి శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించి స్వీట్స్ మరియు జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పట్టణ మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైలు ఢీకొని విద్యార్థి దుర్మరణం..

– మృతుడు మదనపల్లె పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు రమణారెడ్డి కుమారుణిగా గుర్తింపు






**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** కురుబలకోట రైల్వే స్టేషన్ సమీపంలో రైలు ఢీకొ ని గురువారం ఓ విద్యార్థి దుర్మరణం చెందిన విషాదకర సంఘటన వెలుగు చూసింది. కదిరి రైల్వే ఎస్సై రహీం కథనం మేరకు విద్యార్థి కురబలకోట రైల్వే స్టేషన్ వద్ద రైలు రోడ్డు క్రాస్ చేస్తుండగా రైలు ఢీకొనడంతో విద్యార్థి అక్కడికక్కడే దుర్మరణం చెందాడని చెప్పారు. మృతి చెందిన యువకుడు మదనపల్లి పట్టణంలోని శ్రీ సిద్ధార్థ జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. ఈ క్రమంలో మదనపల్లి టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకట్రమణారెడ్డి రెండవ కుమారుడు వై.పవన్ కుమార్ రెడ్డి (18 ) మదనపల్లె నుండి కురబలకోట మండలంలోని రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపాన ఉన్న రైలు ట్రాక్ కింద రోడ్డు క్రాస్ చేస్తుండగా రైలు ఢీకొని మృతి చెందాడు. సంఘటనా స్థలానికి రైల్వే ఎస్సై రహీం, హెడ్ కానిస్టేబుల్ భాష హృదయ హాన్నిపరిశీలించిపంచనామా అనంతరం పోస్టు మార్టం నిమిత్తం మదనపల్లె జిల్లా హాస్పిటల్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లాలో మిచౌంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన అరటి రైతాంగానికి ఎకరాకు రెండు లక్షలు నష్టపరిహారం చెల్లించాలి

– తక్షణ సహాయక చర్యలు చేపట్టకపోతే కలెక్టరేట్ ముందు ఆందోళన తప్పదు

– సిద్దవటం మండలం శివుని పల్లెలో నేలకొరిగిన అరటిపంటలను పరిశీలించిన సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్



**సిద్దవటం మేజర్ న్యూస్ :** జిల్లాలో బుధవారం "మిచౌంగ్ తుఫాన్" వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోక పోతే ఆందోళన తప్పదని సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ హెచ్చరించారు. గురువారం సిద్ధవటం మండలంలోని శివుని పల్లె లో నేలమట్టమైన అరటి తోటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ శివుని పల్లెలో జోగుపల్లి సుబ్బారెడ్డి తోటలో ఏడు లక్షల రూపాయల వరకు ఖర్చు పెట్టాడని ఈ అకాల తుఫాన్ కారణంగా తోట మొత్తం నేలమట్టం అయ్యిందని ఆ రైతును ప్రభుత్వం పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని ఆయన రాష్ట్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి తుఫాను వల్ల పెను ప్రమాదం పొంచి ఉన్నదని జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండి ముందస్తు సహాయక చర్యలకు సిద్ధం కావాలని ముందస్తు మీటింగులు పెట్టి పెడుతున్నారే తప్ప, ఆచరణలో సహాయక చర్యలు చేపట్టడం లేదన్నారు. గత రెండు రోజులుగా ఎడతెరిపిలేని వర్షాల వల్ల రోజువారి కూలీ చేసుకునే పేదలకుపూటగడవడమే భారంగా ఉందని అలాంటి వారికి భోజనం ఏర్పాటు చేయాల్సిన బాధ్యతను అధికారులపై ఉందన్నారు. జిల్లాలో అరకొరగా సాగు చేసిన చేతికొచ్చిన వరి, అరటి ఆకుతోటలు, బొప్పాయి పంటలు పూర్తిగా చేలోనే నేలకొరిగింద న్నారు. జిల్లాలో అక్కడక్కడ సాగుచేసిన మినుము, సెనగ, ఉద్యాన పంటలు నేలబట్టమయ్యా యన్నారు. పత్తి పంట, పూల తోటలు పాడైపోయిం దన్నారు. రైతు భరోసా కేంద్రాలలో రైతులకు అవసర మైనవ్యవసాయయంత్రాలు అందు బాటులో ఉంటాయనిచెబుతున్నప్పటికీ ఆచరణ లో ఎక్కడ అందుబాటులో లేవని వరి కోత మిషన్లు యంత్రాలన్నీ వైసీపీ నేతల ఇళ్లలో ఉన్నాయని వారు ఎద్దేవ చేశారు. యంత్రాల అందు బాటులో ఉంటే సగానికి పైగా పంట నూర్పిడి సకాలంలో చేసుకునే వారన్నారు. కనీసం దాన్యం కప్పుకోవడానికి, పట్టలు సరఫరా కూడా ప్రభుత్వం నిలిపేసిందని రైతులు ఆవేదన ఉన్నారని వ్యక్తంచేశారు. తక్షణం ప్రభుత్వం దెబ్బతిన్న పంటల వివరాలను నమోదు చేసి పంటల బీమా పెట్టుబడి రాయితీ పరిహారాన్ని స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం చెల్లించాలని, తక్షణం తుఫాన్ సహాయక చర్యలు చేపట్టాలనివారుడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లోఏపీ రైతు సంఘం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి బి.దస్తగిరి రెడ్డి, సిద్ధవటం మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు సురేష్ బాబు తోపాటు బాధిత రైతులు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుమార్తె పుట్టినరోజు సందర్భంగా కూరపర్తి ఆశ్రమంలో అన్నదానం

– సూర్య పాత్రికేయుడు ఈశ్వర్ రెడ్డి వెల్లడి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** తన కుమార్తె తనూష పుట్టినరోజుని పురస్కరిం చుకుని మదనపల్లి మండలం బసినికొండ నందు గల కూరపర్తి సాయి చైతన్య స్రవంతి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ విద్యార్థులకు సూర్య పాత్రికేయుడు ఈశ్వర్ రెడ్డి,రేవతి దంపతులు అన్నదానం చేశారు.గురువారం సాయి చైతన్య స్రవంతి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నందు గల విద్యార్థులకు మధ్యాహ్నం అన్నవితరణ కార్యక్రమం నిర్వహించి నిర్వాహకులు పద్మనాభరెడ్డి సేవలను అభినందించారు.దశాబ్దాలుగా నిరాదరణకు గురై తల్లి,తండ్రులు లేని పేద విద్యార్థులను అక్కున చేర్చుకొని వారికి ఆశ్రయం ఇవ్వడమే కాకుండా విద్యాబుద్ధులు నేర్పించి ప్రయోజకులుగా తీర్చిదిద్దుతున్న వారి సేవలకు వెలకట్టలేనివని కితాబునిచ్చారు.నిర్వాహకులు పద్మనాభరెడ్డి మాట్లాడుతూ తమట్రస్ట్‌ఆధ్వర్యంలోఉన్న విద్యార్థులకు సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.దాతల సహాయ సహకారాలతోని నిర్విఘ్నంగా ట్రస్టు సేవలు ము ందుకుసాగుతున్నాయనిపేర్కొన్నారు.చిన్నారితనూషమరెన్నో పుట్టిన రోజు లుజరుపుకొనిశ్రీవారిఆశీస్సులతో ఉజ్వల భవిష్యత్తును అందుకోవాలని ఆకా ంక్షించారు.కార్యక్రమంలోఈశ్వర్‌రెడ్డివారికుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## మైనార్టీల అభ్యున్నతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

– పాలఏకరి సాధికార సమితి సభ్యులు ఢిల్లీ మనిగే భాస్కర్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీతోనే మైనార్టీల అభ్యున్నతి సాధ్యమని మదనపల్లి నియోజకవర్గం పాలఏకరి సాధికార సమితి సభ్యులు ఢిల్లీ మనిగే భాస్కర్ నాయుడు పేర్కొన్నారు. గురువారం స్థానిక నియోజకవర్గం టిడిపి కార్యాలయంలో పార్టీ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో జరిగినముస్లిం మైనారిటీ ఆత్మీయ సమావేశానికి హాజరై సంఘీభావం తెలిపారు.అలాగే మైనార్టీ రాష్ట్ర మరియు స్థానిక నాయకులను కలుసుకున్నారు.ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ ఆత్మీయ సమావేశం గురించి అయన స్పందిస్తూ అందరితో సమన్వయం చేసుకొంటూ కలిసి కట్టుగా ముందుకు పోవాలని కోరారు.రానున్న ఎన్నికల్లో మైనార్టీల పక్ష పాతి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు విజ యానికి అందరూ సహకరించి గెలిపించాలని ఆకాం క్షించారు.గత టిడిపి పాలనలో మైనార్టీలకు చంద్ర బాబు నాయుడు అందించిన సంక్షేమ పథకాలను ప్రోత్సాహకాలను గుర్తు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకె పరిమితం చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాజంపేట మహిళా నాయకురాలు విజయమ్మ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వ్యవసాయ పరిశోధనా కేంద్ర శాస్త్రవేత్తలు



**చెన్నూరు మేజర్ న్యూస్:** మండలంలోని ఓబులంపల్లి గ్రామ పరిధిలో మిగ్ జామ్ తుతుఫాను కారణంగా నెలకొరిగి దెబ్బతిన్న పంటలను వ్యవసాయ పరిశోధన కేంద్రం ఊటుకూరు ప్రధాన శాస్త్రవేత్త ఎం జాన్సన్,కే సునీల్ కుమార్ పరిశీలించారు.వర్షానికి దెబ్బతిన్న పంటలలో తీసుకోవాల్సిన చర్యలను గురించి రైతులకు తెలియజేశారు.వరిచేను పడిపోయి నీట మునిగితే ప్రాపికోణోజోల్ ఒక మిల్లీలీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు.అదే విధంగా వరి దుబ్బు చేసే దశ నుండి పొట్ట దశలో ఉన్న వాటికి తెగులు రాకుండా ట్రేబుకోనజోల్ ట్రై ఫోక్సికోబిన్ ఎకరానికి 80 -120 గ్రాములు కాండం తోలుచు పురుగు రాకుండా క్లోరాంత్రనిపోల్ ఎకరాకు 60 మిల్లీలీటర్లు నీటిలో కలిపి పిచికారి చేయాలని.అదేవిధంగా మినుము పంటకు హెక్సకోనజోల్ 400 మిల్లీలీటర్లు ఏకరాకు నోవాల్ రాన్ 300 మిల్లీ లీటర్లు రెండింటిని కలిపి పిచికారీ చేయాలన్నారు.అలాగే జొన్నలో గింజ బూజు తెగులు రాకుండా ఉండటం కోసం కార్బన్డిజం ఒక గ్రాము లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలన్నారు పిచికారీ చేసేటప్పుడు అందులో 13 0 45 10 గ్రాములు లీటర్ నీటిలో కలుపుకొని పిచికారి చేయడం వలన మొక్క నిలబడుకుంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే శ్రీదేవి అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఇందిర, రైతులు పాల్గొన్నారు.



## ఓబనపల్లి యూత్‌కు క్రికెట్ కిట్టుకు 15 వేలు వితరణ, ఎమ్మెల్యే,

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో గురువారం సాయంత్రం వైసీపీ కార్యాలయం నందు ఓబనపల్లి అరుంధతి వాడకు చెందిన యూత్ కి కావలసినటువంటి క్రికెట్ కిట్టుకు కావాల్సిన 15వేల రుపాయలు నగదును ప్రభుత్వ విప్, శాసనసభ సభ్యులు కొరముట్ల శ్రీనివాసులు , ఉప మండలాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణా రెడ్డి,రమణా రెడ్డి, మండల కన్వీనర్ సుధాకర్ రాజు సీనియర్ పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు ఓబనపల్లి అరుంధతి వాడ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## బైకు ఢీకొని బయటకొచ్చిన పొట్ట పేగులు..

– బాధితుని పరిస్థితి విషమం..

**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** బైకు ఢీకొనడంతో ఓ యువకుని పొట్ట పేగులు బయటకు వచ్చిన ఘటన గురువారం ఉదయం మదనపల్లి పట్టణంలో జరిగింది. ఒకటవ పట్టణ పోలీసుల కథనం మేరకు.. స్థానిక మోతి నగర్లో ఉంటున్న ఫర్దీన్ (20) స్థానిక బసిన కొండ వైపు నుంచి బైకులో వేగంగా అర్ధరాత్రి వేళ మోతి నగర్ కు వస్తుండగా మార్గమధ్యంలోని లీల పబ్లిక్ స్కూల్ దగ్గర మరో బైకు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఫర్టిన్ తీవ్రంగా గాయపడి పొట్ట పేగులు బయటకు రావడంతో బాధితుల్ని స్థానికులు వెంటనే జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పింది. ఇదిలా ఉండగా బైకు దీకొంటే పొట్ట పేగులు బయటకు వస్తాయా..?ఏమో మరి...! పొట్ట పేగులు బయటకు రావడంతో అతన్ని ప్రమాదానికి కారణమైన మరో బైకు లోని యువకులు హుటా హుటిన స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రధమ చికిత్సలు అందించారు. పరిస్థితి విషమించడంతో వెంటనే తిరుపతి రుయా ఆస్పత్రికి తీసుకెళ్లారు.



నందలూరు మండలంలోని కొమ్మూరు గ్రామంలో గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు ఆ గ్రామానికి చెందిన వెలగచర్ల సుబ్బమ్మ (68) ఇంటిలోని రేకుల పందిరి కింద నిద్రపోతున్న సమయంలో వర్షానికి పందిరి నాని దాని కింద ఉన్న కోయలు ఆమె మీద పడడంతో మరణించిందని తాసిల్దార్ కి సమాచారం రావడంతో బుధవారం ఆయన ఆ గ్రామాన్ని సందర్శించి. జరిగిన ఘటనపై ఆమె భర్త వెలగచర్ల రాజన్న ను వివరాలు అడిగి తెలుసుకుని వారి పరిస్థితి గమనించి కొమ్మురు వాలంటీర్ వి పెంచలయ్య సహకారంతో.తాసిల్దార్ తన నుండి పదివేల రూపాయలు మొత్తాన్ని వారికి ఇవ్వడం జరిగింది. తమ కష్టాన్ని చూసి తాసిల్దార్ సత్యానందం మాకు ఈ విధంగా సహాయం చేయడం ఆయన మేలు మరువ లేమని రాజన్న కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.

## ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లు పంపిణీ

**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** స్థానిక పట్టణంలోని ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో గురువారం స్థానిక మెయిన్ బజార్ లోని శ్రీ వాసవీ మత్కన్యకా పరమేశ్వరీ ఆలయంలో (అమ్మవారి శాలలో) పేద ఆర్యవైశ్య విద్యార్థులకు స్కాలర్షిప్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సభ సెక్రటరీ మురికి నాగేశ్వరరావు మాట్లాడుతూ శ్రీ వాసవీ విద్యా సంక్షేమ నిధి ద్వారా గత 15 సంవత్సరాలుగాపేదఆర్యవైశ్యవిద్యార్థులకుప్రతి సంవత్సరం దాతల సహకారం తో స్కాలర్షిప్ లు అందజేస్తున్నామని వివరించారు. అదే వాసవీ ఆర్యవైశ్య పేదల సంక్షేమ నిధి ద్వారా పేద ఆర్యవైశ్యులకు ఆరోగ్యం కోసం సహాయం చేస్తామని తెలిపారు. వాసవీ హెూమియో వైద్య శాల ద్వారా కులమతాలక తీతంగా చాలామందికి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సేవలు మరిన్ని ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గురువారం దాదాపు 150 మంది విద్యార్థులకు 10, ఇంటర్ చదివే వారికి 1000 రూపాయలు, డిగ్రీ ఆపైన చదివే వారికి 1500 స్కాలర్షిప్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ కోశాధికారి మిట్టా శంకర్ బాబు,సహాయకార్యదర్శి మురికి సుబ్రహ్మణ్యం, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## తుఫాను వల్ల దెబ్బతిన్న పంటలు పరిశీలన

రైతులకు సూచనలు అందించిన శాస్త్రవేత్తలు జాన్సన్, సునీల్ కుమార్

**వల్లూరు మేజర్ న్యూస్ :** తుఫాన్ వల్ల దెబ్బతిన్న వరి పంటలను ఏ విధంగా కాపాడుకోవాలో అనే విషయాలను వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు సునీల్ కుమార్, జాన్సన్ వివరించారు గురువారం ఇసుక పల్లె గ్రామంలో వర్షం తాకిడికి దెబ్బతిన్న వరి పైరును పరిశీలించారు ఐదు శాతం ఉప్పు ద్రావణం పిచికారి చేయడం వల్ల కోతకు నేలపై పడిన వరి పంటను మొలకలు రాకుండా కాపాడుకోవచ్చు అన్నారు శనగ పంట సాగులో రబ్బరు శనగపచ్చ పురుగు నివారణకు బారా జెడ్ పురుగుమందును 2.5 ఎంఎల్ కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాయి జ్యోతి గ్రామ వ్యవసాయ సహాయకురాలు సురేఖ రైతులు పాల్గొన్నారు



## నిరాశ్రయులకు అన్నదాన వితరణ



**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు మండలం కృష్ణాపురం గ్రామంలో భూమిరెడ్డి డేవిడ్ శ్రీమతి కీర్తిశేషులు భూమిరెడ్డి మెర్సి అకాల మరణం చెందగా జ్ఞాపకార్థ ఆదరణ కూడికగా తమ కుమారులు భూమిరెడ్డి ఆశీర్వాదం, చంటికూతుర్లు, కోడళ్ళు బంధువులు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకొని కార్యక్రమంలో మిగిలిన ఆహారాన్ని నిరాశ్రయులకు పేదవారికి అన్నదాన వితరణ చేయడం జరిగింది.



## ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్‌ను కలిసిన ఎస్.ఎఫ్.ఐ నాయకులు



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలోని స్థానిక ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి గారిని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వీరపోగు రవి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ.. విద్యారంగంలో జరుగుతున్న సమస్యల పైన నిరంతరం భారత విద్యార్థి ఫెడరేషన్ కృషి చేస్తుందని 51 ఏళ్ల నుండి ఇప్పటివరకు ఎన్నో విజయాలు సాధించిన చరిత్ర ఎస్.ఎఫ్.ఐ విద్యార్థి సంఘానికి ఉందని విద్యార్థులతో కలిసిపోతూ వారి సమస్యల మీద పోరాడుతూ ఎస్.ఎఫ్.ఐ చేస్తున్న కృషి మరువలేనిదని మరెన్నో విజయాలు ఎస్.ఎఫ్.ఐ నాయకత్వం సాధించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా సహాయ కార్యదర్శి కరిష్మా మండల నాయకులు చారి, ప్రేమ్ , విజయ భాస్కర్,వంశీ, గీత, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పోరుమామిళ్ల, చుట్టు ప్రక్కల మండలాల ప్రజలకు సంజీవినిగా రైట్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన నాగమణి అనే మహిళకు పోరుమామిల్లలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ నందు ఆపరేషన్ నిమిత్తమై హాస్పిటల్లో చేరగా హాస్పిటల్ వైద్య సిబ్బంది ఓ పాజిటివ్ రక్తం ఏర్పాటు చేసుకోవాల్సిందిగా తెలుపగా పేషెంట్ తాలూకా బంధుమిత్రులు రక్తం కోసం రైట్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు నాయబ్ రసూల్ నో సంప్రదించగా అతను వెంటనే స్పందించి పోరుమామిళ్ల పట్టణానికి చెందిన షేక్ అస్లాం చే ఓ పాజిటివ్ రక్తం అత్యవసరంగా రక్త దానం చేపించారు. అడిగిన వెంటనే రక్తదానం చేసిన అస్లాం ను సంస్థ ఫౌండర్ రసూల్ ,ప్రసాద్ లు అభినందించారు. ఎవరికైనా అత్యవసరంగా రక్తం కావాలనుకుంటే 8125991900,వాట్స్ అప్ నంబర్ కి మెసేజ్ చేయాలని తెలిపారు.

